కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :30 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం మే 13, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్



**హైరాబాద్,12(తెలుగు వెలుగు):** తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు,

వివరాలు 2లో



# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్దమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

**న్యూఢిల్లీ,మే 12(తెలుగు వెలుగు):** పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్దంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై

వివరాలు 2లో



# నిరంతరాయంగా ఉపగ్రహా పర్యవేక్షణ

- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడి

**న్యూఢిల్లీ,12(తెలుగు వెలుగు):** పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో

వివరాలు 2లో

# సీఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలసి సూచన



**హైరాబాద్,మే 12(తెలుగు వెలుగు):** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడు తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల

వివరాలు 2లో

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
- పాక్లోఓ పౌరులకు నష్టం కలగుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి



**న్యూఢిల్లీ,మే 12(తెలుగు వెలుగు):** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయ వంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని

వివరాలు 2లో

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైరాబాద్,మే 12(తెలుగు వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌర వాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను

వివరాలు 2లో



# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

**హైరాబాద్,12(తెలుగు వెలుగు):** ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులుతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాత, రాజన్న, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో గంటలకు 40-50 కిలోమీటర్ల ఈదురుగాలులతో వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్ట్ మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ది లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



**ఖమ్మం, 12(తెలుగు వెలుగు):** బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల

వివరాలు 2లో

# మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

## - భారత్ కూల్చివేతపై పాక్ స్పందన

**ఇస్లామాబాద్, మే 12(తెలుగు వెలుగు):**ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామ న్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధు నిక పర్యావరణ వ్యవస్థలను రూపొందిం చడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్ని జెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ-దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచే స్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్ర స్థానంలో ఉందన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వ్యాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేముందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ-ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.



# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

దాడులు, అమాయక ప్రజల ఊచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷-టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రరిజం, పీవోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు- ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)




ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. బహుళ ఆయుధ వ్యవ స్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైత ం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలి గామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# బిఆర్‌ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించామన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ- 5వ స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు-, డ్రోన్ -టె-క్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటు-న్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు- ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, -టె-లీ-ఎడ్యుకేషన్, -టె-లీ-మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్-1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్చేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్చేంజ్‌లో తాకట్టు- పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్స్చేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్ర చారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.







## ఘనపూర్ గ్రామంలో ఘనంగా మల్లన్న స్వామి జాతర

### - 'ప్రజలపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి": కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్‌చెరు మండలంలోని ఘనపూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర మహెూత్సవాలు వైభవంగా కొనసాగాయి. ఈ పవిత్ర ఉత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## తోపుడు బండివద్ద దోసె ఎంపి అల్పాహారం



**తెలుగు వెలుగు ప్రతినిధి అశ్వారావుపేట:** హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం ఉదయం మండల కేంద్రం అశ్వారావుపేటలో రోడ్డుపై పెట్టిన తోపుడు బండివద్ద టిఫిన్ తిన్నారు. అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎంపి రామసహాయం రఘురామరెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి వెళుతూ పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్ లో ఆగారు. రోడ్డు వెంట ఉన్న టిఫిన్ బండి వద్దకు ఓ సామాన్యుడి మాదిరిగా వెళ్లి హాఫ్ దోస, సింగల్ ఇడ్లీ తినగా సార్ భలే సింపుల్ అంటూ స్థానికులు ఒకింత ఆశ్చర్యంగా చూశారు. అక్కడున్న స్థానిక ఆదివాసీ యువతను ఆప్యాయంగా పలకరించగా వారంతా ఎంపీతో సెల్ఫీలు తీసుకుని ఆనందించారు.

## కెపిహెచ్బి కాలనీలో ఘనంగా మదర్స్ డే వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీలో మదర్స్ డే సందర్భంగా స్థానిక నాయకురాలు రేఖా రాజు ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి హాజరై మహిళలకు మాతృ దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు ఆటల పోటీల్లో నిర్వహించారు.మహిళలు ప్రతిభ రామారెడ్డి సుజాత లక్ష్మి సరోజ దేవి శ్రీదేవి ఆనంద్, అనంత, శివలీల లాస్య, పని, కృష్ణవేణి శిరీష, శిల్పలు పాల్గొన్నారు.



# నడి రోడ్డున బట్టలు ఊడగొట్టి బింగీలు తీయిస్తా....

- ఈటెలపై జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్...
- నల్లికుంట్ల రాజకీయాలు మానుకో...
- పదవులు రాకపోయేసరికి గంజాయి తాగిన వాడిలా ఈటెల తయారయ్యాడు..
- మల్కాజ్గిరి పార్లమెంటు సమస్యలు ఎప్పుడైనా పట్టించుకున్నావా...?



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గురించి కానీ మళ్ళీ ఇంకోసారి లూజ్ కామెంట్స్ చేస్తే నడిరోడ్డులో బట్టలు విప్పి గుంజీలు తీయిస్తానని ఈటల రాజేందర్కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈటల రాజేందర్ ఇప్పటికైనా నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలని సూచించారు. లిమిట్స్ దాటి నువ్వు మాట్లాడావు.. అందుకే నేను లిమిట్స్ దాటి సమాధానం ఇస్తున్నానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్పై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఒక్కరోజు కూడా ఈటల మాట్లాడలేదని అన్నారు. బీజేపీలో కోరుకున్న పదవులు రాకపోయేసరికి గంజాయి తాగిన వాడి లెక్క.. ఓ సైకో లాగా మారిపో యాడని ఎద్దేవా చేశారు. బూతులు మాట్లాడేవారికి బూతులతోనే సమాధానం చెబుతానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పదవి రాలేదని ప్రస్టేషన్లో ఈటల మాట్లాడుతున్నాడని ఎద్దేవాచేశారు. నిన్ను చూసి జాలిపడి సీఎం రేవంత్ రెడ్డి వదిలేస్తున్నాడేమో కానీ.. మేము అలా వదిలేయమని హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం..



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేరిలిం గంపల్లి నియోజ కవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనార్టీ మోర్చా నాయకులు ఎండీ.సలీం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని డాక్టర్లకు,నర్సులకు సత్కరించారు.వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తిని అంకిత భావంతో, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణలో సేవలందిస్తున్న నర్సులందరికీ శతకోటి కృతజ్ఞత వందనాలు తెలియజేసి వారికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హాస్పిటల్ ను సందర్శించి పలు సమస్యలను గుర్తించి త్రాగునీటి మరియు శానిటేషన్ సమస్యలను పరిష్కరించారు.అలాగే మిగితా సమస్యలను కూడా పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష , బీజేపీ జిల్లా నాయకులు బాబు రెడ్డి పవన్ , దేవేందర్ దాస్ , రాజ్ దీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

### •సెంటర్ ల్కెటింగ్ పనుల పరిశీలన

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలో పర్యటించారు. ముందుగా నల్లివారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాదపడుతున్న నల్లబోతుల వెంకన్నను, నల్లబోతుల వసంతరావులను పరామర్శించి ఆరోగ్యపరిస్తితి తెలుసుకున్నారు. దమ్మపేటలో రోడ్డుప్రమాదంలో మరణించిన తాళ్ళ శంకర్ కుమారుని పార్దీవదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం దమ్మపేట శివారు నుండి నెమలిపేట వరకూ జరుగుతున్న సెంటర్ ల్కెటింగ్ పనులను జారె పరిశీలించి గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ తప్పనిసరి ...!

- ప్రతిరోజు 48 స్లాట్స్ ల చొప్పున కేటాయిస్తున్నారు. ..
- దస్తావేజుల తాకిడి అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్లలో మాత్రం 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయి




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులువ తరం చేసేందుకు రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ స్లాట్ బుకింగ్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇప్పటికే మొదటి విడుదల పలు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ప్రక్రియ సత్ఫలితాలు ఇస్తుండడంతో రెండవ దశలో ఈనెల 12వ తేదీ నుంచి హైదరాబాద్, సౌత్ హైదరాబాద్, రంగారెడ్డి, శేరిలింగంపల్లి, ఫరూక్ నగర్, షాద్నగర్, మహేశ్వరం, వనస్థలిపురం, ఉప్పల్, ఘట్కేసర్ , నారాపల్లి, మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకురానున్నారు. రిజిస్ట్రేషన్ ల కోసం సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు విచ్చేసేవారు తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకోవాలీ. ఒకేసారి అధిక మొత్తంలో రిజిస్ట్రేషన్ కోసం దస్తావేజులు రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇలాంటి సమస్యలను అధిగమించేందుకే స్లాట్ బుకింగ్ తప్పనిసరనీ, స్లాట్ బుకింగ్ కోసం registration.telangana.gov.in వెబ్సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకొని నిర్దేశించుకున్న రోజున ఖచ్చితంగా హాజరై ప్రక్రియను పూర్తిచేసుకుని వెళ్లిపోవచ్చు. ప్రతిరోజు 48 స్లాట్స్ ల చొప్పున కేటాయిస్తున్నారు. దస్తావేజుల తాకిడి అధికంగా గల సబ్ రిజిస్ట్రార్లలో మాత్రం 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయి.

## మండలంలో పర్యటించిన ఎంపి రఘురామ్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె




**తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి సోమవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి రూ.2.40కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏఎస్ఆర్నగర్, పేరాయిగూడెం, ఫైర్ కాలనీలలో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం కావడిగుండ్ల పంచాయతీ ఎమ్మెల్యే జారె దత్తత గ్రామమైన చెన్నాపురంలో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించటం జరుగుతుందని దానికి అనుగుణంగా నేడు రూ.2.40 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందులో భాగంగానే మారుమూల గిరిజన గ్రామమైన చెన్నాపురాన్ని దత్తత తీసుకుని అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించే సంక్షేమ పథకాలను చక్కగా సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా అతికొద్ది రోజుల్లోనే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇందిర మహిళాశక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొంది పోడు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇందిర సౌర గిరి వికాస్ పథకం ద్వారా 100శాతం సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లు బోర్లు, మోటర్లు అందిస్తామని, పామాయిల్ పంట సాగు చేసేలా ప్రోత్సహించి రాయితీల ద్వారా ఎరువులు, బిందు సేద్యం పరికరాలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించటం కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారు మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వారి వారి కుటుంబాలను సంరక్షించుకోవాలన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ పథకాలు అందిస్తుందన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా మహిళా ఉద్యోగినులను ఘనంగా సన్మానించారు. పర్యటనలో భాగంగా గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించి రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కృష్ణప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి రజనీ పట్ల వ్యవహరించిన తీరును ఖండించిన భీమేష్




**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** మహిళ,మాజీ మంత్రి అని కూడా కనీసం చూడకుండా విడుదల రజని పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు అద్దం పడుతుందని అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి బీసీ సెల్ కన్వీనర్ కొండేటి భీమేశ్వర స్వామి విమర్శించారు. సోమవారం అనపర్తి వైసీపీ కార్యాలయంలో భీమేశ్వర స్వామి మాట్లాడుతూ బీసీ కులానికి చెందిన రాష్ట్ర మాజీ మంత్రి విడుదల రజని పలనాడు జిల్లా మానుకొండ వారి పాలెం లో ఓ కుటుంబాన్ని పరామర్శించి తిరిగి తన అనుచరులతో బయలుదేరుతున్న సమయంలో పోలీసులు రజనీకారు అడ్డుకొని తన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసే క్రమంలో ఎందుకు అరెస్టు చేస్తున్నారు అని ప్రశ్నించి, అడ్డుకోవడంతో మాజీ మంత్రి రజనిని నెట్టివేసిన పోలీసులు తీరు పట్ల భీమేశ్వర స్వామి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలు అనే గౌరవ లేకుండా కనీసం రాజ్యాంగ, చట్ట నియమ నిబంధనలు పాటించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు.మాజీ మంత్రి విడుదల రజని పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును భీమేశ్వర స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు బండారు శ్రీనివాస్, తుమ్మ రాజేశ్వరి, సత్తిబాబు, చింతా రామారావు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా రాందేవరావ్ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనదనీ నర్సులు అందించే సేవలు దైవీకమైనవ నీ అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానమనీ ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుందనీ గత 17 సంవత్సరాలుగా ఇంటర్నేషనల్ నర్సింగ్ దినోత్సవాన్ని అత్యంత ఉన్నతంగా, వైభవంగా జరుపుతున్నామనీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లక్ష్మీ కమలాకర్ పేర్కొన్నారు. రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారమనీ అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతిని, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మోరేని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదుని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.

# ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

● పంగిడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్






**కమలాపూర్, మే 12:** ఎంపియుపిఎస్ పంగిడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాసు అధ్యక్షతన బడిబాట ఉల్లాస్, నిల్ప్ కార్యక్రమ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం ఎ.రాజేందర్ రెడ్డి కవిత, రజిత వెంకట్ రాజం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ రాధ, విఒ మౌనిక అంగన్వాడీ టీచర్ చామంతి, పొదుపు సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాసు మాట్లాడుతూ గ్రామంలోని నిరక్షరాస్యులయిన మహిళల వివరాలు 14 సంవత్సరాలలోపు ఉండి బడి మానేసిన పిల్లలు వివరాలు, టెన్త్ పాస్ అయి 15 సంవత్సరాల వయసు పైబడి ఉండి కళాశాలలో చేరని విద్యార్థుల వివరాలు, బడీ ఈడు పిల్లల యొక్క వివరాలు, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల వివరాలు సర్వే చేసి అమ్మ ఆదర్శ ఆదర్శ పాఠశాల కమిటీ, విఒల సహకారంతో పొదుపు సంఘాల లీడర్లు ఈ నెల 20 తారీకులోగా అందించాలన్నారు. అంతే కాకుండా గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తూ ఉచిత పుస్తకాలు దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగి జావా, గుడ్లు తదితరాలన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రాధా, వివో మౌనికలు మాట్లాడుతూ నిరక్షరాశులయిన మహిళల, విద్యార్థుల యొక్క వివరాలు సర్వే చేసి అందియ్యడానికి మా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అంతే కాకుండా గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలన్నారు. ప్రభుత్వం ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తూ ఉచిత పుస్తకాలు దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగి జావా, గుడ్లు తదితరాలన్ని అందిస్తుందన్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు.

# ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి: వ్యాపారవేత్త వర్టెక్స్ వర్మ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధి శ్రీనివాసకాలనీలోని పర్వతవర్ధని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రముఖ వ్యాపారవేత్త వర్టెక్స్ అధినేత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులు నూతనంగా నిర్మించిన మహా మండపం, రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు, కాలనీవాసుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వర్టెక్స్ వర్మ, లక్ష్మీకుమారి దంపతులు మహోత్సవాల్లో శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి రాజగోపురం శిఖర ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా వర్టెక్స్ వర్మ మాట్లాడుతూ, ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకున్నట్లు చెప్పారు. పాడిపంటలతో ఉభయ తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు శనగవరపు యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# అక్కడ జరిగేది ఆపరేషన్ సింధూర - అనపర్తిలో జరిగేది ఆపరేషన్ చాణక్య : ఎమ్మెల్యే నల్లమిల్లి

● వారంలో మరో సీన్ చూపిస్తానంటున్న ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇటీవల అనపర్తిలో సోషల్ మీడియా టీమ్ తో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. కొత్తూరు శివాలయం విషయంలో నా పై తప్పుడు ప్రచారం చేసి నేను బిజెపిలో ఉన్నాననే కారణంతో ఆర్ఎస్ఎస్, విహెచ్పి, భజరంగ్ దళ్ ను రెచ్చగొట్టాలని చూసి భంగబడ్డారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.రామవరం కు చెందిన ఆరో వేలు ఎన్నికల తరువాత రాజీ బేరాలకు వస్తే మన వాళ్ళతో చచ్చిన పామును ఇంకెందుకు కొట్టడం వదిలేయండి అన్నానని మళ్ళీ యువత పై కామెంట్స్ చేస్తే వారి ఆగ్రహానికి భయపడి గ్రామ పెద్ద రామలింగారెడ్డి ద్వారా బ్రతిమిలాడటం మొదలు పెట్టాడని ఎమ్మెల్యే బాంబు పేల్చారు.సొంత పంచాయతీ పాలక సభ్యులు ఈ ఆరో వేలు పై అవిశ్వాస తీర్మానం పెట్టడం,వారిని బ్రతిమిలాడుకోవడం, మెంబర్లు వినకపోవడంతో గత్యంతరం లేక రాజీనామా చేసేయడం జరిగిందని ఎమ్మెల్యే కుండ బద్దలు కొట్టారు.20 మంది ఎంపిటిసిలు ఉన్న బిక్కవోలు ఎంపీపీ దక్కించుకోలేకపోవడంతో పై వార్నింగ్ తో ఇక్కడ తన నాయకత్వాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి వైసిపి నేతకు ఏర్పడిందని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు.రామవరంలో వైసిపి నేతలకు ఒక దెబ్బ తగిలిందని మరో దెబ్బ మరో వారంలో తగలబోతుందంటూ ఎమ్మెల్యే సన్నివేశాన్ని సస్పెన్స్ లో పెట్టారు.అక్కడ జరిగేది సింధూర ఇక్కడ జరిగేది ఆపరేషన్ చాణక్య అంటూ ఎమ్మెల్యే హెచ్చరిక చేయడంతో "రక్తి కట్టిస్తున్న"అనపర్తి రాజకీయంలో త్వరలో జరిగే సీన్ ఏమిటో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# మోడీ ప్రసంగం తర్వాత మళ్లీ పాకిస్తాన్ దాడులు..!

● పలు ప్రాంతాల్లో డ్రోన్ దాడులు ● అనేక ప్రాంతాల్లో బ్లాక్ అవుట్



భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత జాతిని ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత కొన్ని నిమిషాల వ్యవధిలోనే సాంబ కధువ ప్రాంతాల్లో పాకిస్తాన్ డ్రోన్లు భారత్ లోకి ప్రవేశించాయి. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో బ్లాక్ అవుట్ పాటిస్తున్నారు. కుక్క తోక వంకర అని పలు సందర్భాల్లో చెబుతున్న భారత్ ట్రంప్ ఆదేశాల మేరకు యుద్ధాన్ని ఆపినందుకు ససే మీద నచ్చని పాకిస్తాన్ సైనికులు ఉగ్రవాదులు సైతం భారత్ పై మళ్లి దాడి చేస్తున్నాయి. మరోసారి కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాకిస్తాన్ వ్యవహారం పట్ల ప్రజలు కూడా ఆశ్చర్య చకితులవుతున్నారు. ఓవైపు యుద్ధం విరమించామని చెబుతున్న భారత అధికారులు మరోవైపు ప్రధాని మోడీ ప్రసంగం తర్వాత కొన్ని నిమిషాల వ్యవధిలో దాడులకు ఉపక్రమించడం పట్ల అసలు ఏం జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు యుద్ధానికి ముందు యుద్ధం తర్వాత అసలు ఏం జరుగుతుంది అన్న పూర్తి విషయాలను భారత ప్రభుత్వం ప్రజల ముందు దాచిపెడుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రంగ ప్రవేశం తర్వాత భారత పాలన ఎవరి చేతిలో ఉందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ పంజాబ్ పలు ప్రాంతాల్లో బ్లాక్ అవుట్ జరుగుతుంది. మరోవైపు ప్రధాని మోడీ మాత్రం యుద్ధం ముగిసింది అన్న సంకేతాలు ఇచ్చారు. ఏది నిజం ఏది అబద్ధం..? ఎందుకు భారత ప్రజల ఆత్మగౌరవాన్ని పరీక్షిస్తున్నారు. ఉగ్రవాదులతో చర్చలు సమంజసమేనా అన్న ప్రశ్న బయలుదేరింది. జలంధర్ ఫిరోజ్పూర్ ప్రాంతంలో కూడా బ్లాక్ అవుట్ ఇప్పుడే ప్రారంభమైంది. పాకిస్తాన్ ను అన్ని విధాల నాశనం చేయగల సప్తసామర్థ్యం పెట్టుకొని ట్రంప్ మాటలు ఆదేశాలు ఖాతరు చేస్తూ మరోసారి భారత ఆత్మగౌరవాన్ని పణంగా పెడుతున్న వ్యవహారాలు తెరమీదకు వస్తున్నాడంతో భారత ప్రజల్లో సహనం సన్నగిల్లుతుంది. వైపు సాక్షాత్తు ప్రధాని మోడీ ఈరోజు బుద్ధ పూర్ణిమ అని చెబుతూ సహనం పాటిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా పాకిస్తాన్ దాడి చేస్తే ఊరుకోబోమని అన్నారు. బుల్లెట్ కా జవాబు మిస్సయిల్ అన్నారు. ఇప్పుడు దీనికి ఏ మిస్సైల్ తో జవాబు ఇస్తారో చెప్పాలి.

# భారతదేశం అంతటా తిరంగా యాత్ర

- ఆపరేషన్ సిందూర్' విజయం తర్వాత బీజేపీ నిర్ణయం
- మే 13 నుంచి 23 వరకు దేశవ్యాప్త 'తిరంగా యాత్ర'
- మోదీ నాయకత్వం, సైనిక పరాక్రమంపై ప్రచారం

భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన నేపథ్యంలో, బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 'తిరంగా యాత్ర' పేరుతో భారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. మే 13న ప్రారంభం కానున్న ఈ యాత్ర, 11 రోజుల పాటు అంటే మే 23 వరకు కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ పటిమతో పాటు, భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలను, పరాక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ 'తిరంగా యాత్ర' యొక్క ముఖ్య ఉద్దేశ్యమని బీజేపీ నేతలు పేర్కొన్నారు.ఈ యాత్ర నిర్వహణ, ప్రణాళికపై చర్చించేందుకు బీజేపీ అగ్రనాయకత్వం వరుస సమావేశాలు నిర్వహించింది. ఆదివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. అనంతరం సోమ వారం నడ్డా.. పార్టీ నేతలు తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో మరోసారి సమావేశమై యాత్రకు సంబంధించిన తుది ప్రణాళికను ఖరారు చేశారు.దేశవ్యాప్తంగా జరగనున్న ఈ 'తిరంగా యాత్ర'లో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు, పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేయాలని బీజేపీ భావిస్తోంది. కేంద్ర మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ యాత్రలో చురుగ్గా పాల్గొంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# నాన్న వచ్చేయి లఘు చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి

**రాయికల్ మే 12:**రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నటించిన "నాన్న వచ్చేయి" లఘు చిత్రం పోస్టర్ ను జిల్లా విద్యాధికారి కె.రాము ఆయన కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించి,చిత్రాన్ని విడుదల చేశారు.అక్కినపెల్లి సతీష్ దర్శకత్వంలో కృష్ణ చైతన్య ట్యూన్స్,యుట్యూబ్ చానెల్ వారు నిర్మించిన ఈ చిత్రం ఆటల కోసం చదువును,చదువు కోసం ఆటలను నిర్లక్ష్యం చేయకూడదని,పిల్లలకు ఆటలు చదువు రెండు ముఖ్యం అనేది ఈ షార్ట్ ఫిలిం ఉద్దేశ్యమని దర్శకులు సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయు జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

**కోరుట్ల మే12:** ఇటీవల మెట్ పల్లి అసిస్టెంట్ సెషన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ గా నియామకం అయిన చెర్లపల్లి ఆనంద్ గౌడ్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సోమవారం సన్మానించారు.ఈ సంద ర్భంగా ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీని వాస్ మాట్లాడుతూ ఆనంద్ గౌడ్ భవిష్య త్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరో హించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్య క్షులు తోగిటి రాజశేఖర్ న్యా యవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, బద్దం ల క్ష్మా రెడ్డి,బోడ లక్ష్మణ్, ఏలేటి రామ్ రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ఓగు లపు శేఖర్,బక్కూరి రమేష్, రాంపల్లి జగన్,ద్యావని స త్యనారాయణ, రమ ణ, అనిరుధ్, వెంకటేష్ ఉన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఆకస్మిక దాడులు

**కోరుట్ల మే 12:** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో మెట్ పల్లి పట్టణంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల పై దాడులు నిర్వహించి తనిఖీలు చేసి పరిశుభ్రత మరియు వారు వి నియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లా స్టిక్ ను స్వాధీన పరుచుకొని సు మారుగా 1500 రూపాయలు జరి మానాలు విధించడంతో పాటు బ ట్ట సంచుల వాడాలని తెలపడం జ రిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడు తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూ ర్తిస్థాయిలో నిషేధించి జూటు బ్యా గులు వాడాలని తెలిపినారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పరిశుభ్రత పాటించా లని ఏరోజుకారోజు మటన్ చికెన్ గాని ఫ్రెష్ గా వండి ఇవ్వాలని ఫ్రిడ్జ్ లో పెట్టి మరుసటి రోజు వండి ఇ వ్వరాదని అలాంటిది మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలి పారు.దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలప డం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నా కర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,పున్నం నాయక్, ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో నర్సుల సేవలు మరువలేనివి

● అందరి బంధువులు ఆసుపత్రిలో నర్సులు




**పత్తికొండ మే 12:-** ఆసుపత్రిలో రోగులకు సొంత బంధువుల్లాగా సేవలందించే నర్సుల సేవలు మరువలేనివని ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ కునిగిరి కల్పన అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ పీహెచ్సీలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని మొదటి నర్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అక్కడ కేక్ కట్ చేసి నర్సులకు పంచిపెట్టారు. ఆసుపత్రికి వచ్చే రోగుల యోగక్షేమాలు వివరాలను ముందుగా నర్సులే తెలుసుకొని రిజిస్టర్ నమోదు చేస్తారని, అలాగే రూగులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యేవరకు వారి యోగక్షమాలపై దృష్టి సారిస్తారన్నారు. అలాంటి వారి సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్వెంకటేశ్వర్లు,డాక్టర్ సత్యనారాయణ, మరియు హెడ్ నర్స్ శాంతలక్ష్మి, స్టాఫ్ నర్సులు రమాదేవి, వసంత, హిమబిందు, బ్లడ్ బ్యాంకు సిబ్బంది దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ చేసిన, తహశీల్దార్ మునివేలు

● తేదేపా సీనియర్ నాయకులు, కే.మల్లికార్జున



**బొమ్మనహాల్ మే 12 :-** మండల కేంద్రమైన బొమ్మనహాల్ లోని తహశీల్దార్ కార్యాలయంలో ముందు, సోమవారం తహశీల్దార్ మునివేలు,తెలుగుదేశం సీనియర్ నాయకుడు,కొత్తపల్లి మల్లికార్జున, ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ,ప్రతి సోమవారం కార్యాలయంకు ప్రజలు పలు రకాల సమస్యలపై,కార్యాలయానికి,ఎక్కువగా వస్తున్నారని,గుర్తించి ప్రతి సోమవారం స్పందన రోజు ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.వేసవి ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి మల్లికార్జున, నేమకల్ బసప్ప,డిప్యూటి తహశీల్దార్,ఆర్.ఐ,వీఆర్వోలు, ప్రజలు,పాల్గొన్నారు,

# బుగ్గ,రాయలచెరువు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి



**యాడికి మే 12 :-**యాడికి మండలం నిట్టూరు వద్ద బుగ్గ, రాయలచెరువు వరకు నిర్మించ తలపెట్టిన రోడ్డు పనులకు సోమవారం తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆర్. అండ్.బి.అధికారులు మాట్లాడుతూ బుగ్గ, రాయలచెరువు రోడ్డు నిర్మాణం 4 కోట్ల నాబార్డు నిధులతో నిర్మితమవుతోందన్నారు.ఈ రోడ్డు నిర్మాణం వల్ల రెండు జిల్లాల సరిహద్దు ప్రజలకు ప్రయాణం సులభతరమవుతుంది అన్నారు. పనులు తొందరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాడికి టి.డి.పి. మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎం.పీ.పీ. వేలూరు.రంగయ్య, రవికుమార్ రెడ్డి, పరిమి చరణ్ , నాగ ముని రెడ్డి,కాంట్రాక్టర్లు, ఆర్.అండ్.బి అధికారులు, టీ.డీ.పీ. బీ.జే.పీ.జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# ఈ నెల 20వ తేదీ నుంచి, కె.సి.ఎల్ -2,క్రికెట్ పోటీలు




**బొమ్మనహాల్ మే 12:-** రాయదుర్గం పట్టణంలోని,ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు,తనయుడు కాలవ భారత్,వారు సోమవారం, పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో కాలువ భరత్ మాట్లాడుతూ,కాలవ క్రికెట్ లీగ్ పేరిట నియోజకవర్గం వ్యాప్తంగా క్రికెట్ పోటీలు నిర్వహించబోతున్నామని,కె.సి.ఎల్ -2,పేరుతో, ఎన్టీఆర్ ట్రోపి కింద,ఈ పోటీలు జరుగుతాయని,ఇ యొక్క అవకాశాన్ని,రాయదుర్గం నియోజ కవర్గంలో,ఉన్న యువత అందరూ,వారి వారి క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్న ఉద్దేశ్యంతో,ఈ యొక్క క్రీకెట్ టోర్నమెంట్,నెల 20వ తేదీ నుంచి క్రికెట్ పోటీలు నిర్వహస్తున్నాం విశ్వ విఖ్యాత నట సాత్వ బౌముడు స్వర్గీయ నంద మూరి తారకరామారావు జన్మదిన వేడకల సందర్భంలో నిర్వహిస్తున్నమని ఈ పోటీలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పేర్ల ను ఈరోజు నుంచి నమోదు చేసుకోవచ్చురు, అదేవిదంగా,మండల స్థాయిలో గెలుపొందిన,వారికి మెదటి బహుమతి 30000 రూ, రెండవ స్థానంలో గెలుపొందిన వారికి 15000 రూ,మరియు మండలం స్థాయిలో టాప్ లో, నిలిచిన,నాలుగు టీం,నియోజక వర్గ స్థాయిలో,అడుతాయని, అక్కడ మొదటి బహుమతి గా, 100000 రూ,రెండవ బహుమతి 50000 రూ,అందజేయడం జరుగుతుంది,ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులందరూ,సద్వినియోగం చేసుకోవలసిందిగా,తెలియజేశారు,

# ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం



**కూకట్ పల్లి మే 12:-** రాందేవరావ్ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనది. నర్సులు అందించే సేవలు దైవీకమైనవి. అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానం. ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుంది. గత 17 సంవత్సరాలుగా ఇంటర్నేషనల్ నర్సింగ్ దినోత్సవాన్ని అత్యంత ఉన్నతంగా, వైభవంగా జరుపుతున్నాము. ఈ కార్యక్రమానికి లక్ష్మీ కమలాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, హార్టికల్చర్ మరియు రేఖ తెరపి గ్రాండ్ మాస్టర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారం. అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతి ని, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మొరే ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్లెడ్జ్ ను రాందేవ్ అసిస్టెంట్ నర్సింగ్ సువరింటెండెంట్ పి.శోభ రాణి అందరితో విజయ వంతంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదుని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.

# అమర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

● ఎన్.డి. విజయ జ్యోతి, మూలం రెడ్డి ధ్రువకుమారరెడ్డి



**కడప మే 12:-** అమర జవాను మురళీ నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనీ వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువకుమారరెడ్డి లు పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్లో భాగంగా జమ్మూకశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని సోమవారం ఉదయం వారు స్వగ్రామం కల్లితండాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి పరామర్శించి తీవ్ర దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసాను కల్పిస్తూ..విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తంన్నీ రూ.50,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అందులో భాగంగా వారు మాట్లాడుతూ.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరువలేనిదని,మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళి త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 సంవత్సరాల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళి కుటుంబ ఆవేదన తీర్చలేనిదన్నారు.జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఆయన త్యాగం దేశానికే గర్వకారణమని,వీరమరణం పొందిన మురళి నాయక్ నేటి యువతకు ఆదర్శంగా ఉందన్నారు. పాతికేళ్ల వయసులో దేశం కోసం ప్రాణాలర్పించి, భారత ప్రజల హృదయాలను గెలుచుకున్న నిజమైన హీరోగా మురళీ నాయక్ నిలిచిపోవడం ఖాయమన్నారు.అంతకుముందుగా కాంగ్రెస్ నాయకులతో కలిసి మురళి నాయక్ సమాధిని సందర్శించి, ఆయన చిత్రపుతానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు,కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు,ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి,పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్,డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్,మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా,హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గో, శేష వాహనాలపై ఊరేగిన శ్రీ లక్ష్మీనరసింహుడు

● ఉదయం గోవాహన ఉత్సవం, సాయంత్రం శేష వాహనోత్సవం

● బ్రహ్మారథోత్సవానికి ట్రైల్ రన్

● నేడు హంస వాహనోత్సవం



**ఉరవకొండ మే 12 :-** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం దేవస్థానంలో ఉదయం స్వామివారు గోవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహుడు శ్రీదేవి భూదేవి సమేత శేష వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం దేవస్థానంలో స్వామివారికి భక్తులు సుప్రభాత సేవలు, మహాభిషేకాలు జరిపించారు. స్వామివారిని అందంగా అలంకరించి విశేష పూజలు చేశారు. సరిగ్గా ఎనిమిది గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని, శ్రీదేవి భూదేవి అమ్మవార్లను అందంగా అలంకరించి ఉత్సవ పల్లకి పైనుంచి ప్రతిష్టాపన పూజలు చేశారు. సాయంత్రం 6:30 కు శేష వాహనంపై ఊరేగుతూ భక్తుల నీరాజనాలు అందుకున్నారు. శ్రీ లక్ష్మీ నరసింహుడు శ్రీదేవి భూదేవి సమేత శేష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కన్నుల పండుగగా గోవాహనం శేష వాహన ఉత్సవాలు ఉభయ దాతలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సురా లక్ష్మీపతి శెట్టి, అతని కుమారులు సురా కృష్ణమూర్తి సూరా బాలరాజు, సుర విశ్వనాథ్, బండి మోటు, బళ్లారి, సుర వెంకట చలమయ్య సెట్టి కుమారులు ఉరవకొండ వారు పాలుపంచుకున్నారు. ఎం సుదర్శన మదిగుబ్బ గ్రామం ఆత్మకూరు మండలానికి చెందిన ఉభయ దాతలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం మహారథోత్సవాన్ని ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో సాకే రమేష్ బాబు, ఆర్ అండ్ బి అధికారులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. -నేడు హంస వాహనోత్సవం. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు మంగళవారం దాతలు హంస వాహనోత్సవం నిర్వహిస్తారు. ఆమిద్యాల గ్రామానికి చెందిన వేలూరు నాగమ్మ గారి మనవడు రంగయ్య ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఈవో రమేష్ బాబు తెలిపారు.

# అనంతపురం మొదటి పట్టణం సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ పై చర్యలు తీసుకోవాలని ధర్నా




**ఉరవకొండ మే 12:-** అనంతపురము మొదటి పట్టణ సీఐ శ్రీ రాజేంద్రనాథ్ యాదవ్ బాధ్యతారహితంగా ప్రజావిరుద్ధ, చట్టవిరుద్ధ ప్రవర్తనపై పై చర్యలు తీసుకోవాలని కోరుతూ యస్ పికీ ఫిర్యాదు చేశారు. ఆయన ప్రజల పట్ల నిర్లక్ష్యంగా, బెదిరింపు ధోరణితో, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారుని ఆరోపించారు. ముఖ్యంగా, సివిల్ కేసులు, కుటుంబ సంబంధిత సమస్యలు వంటి అంశాలు కోర్టు పరిధిలో పరిష్కరించవలసినవి అయినా, సదరు సీఐ వాటిని పోలీసు స్టేషన్లోకి తీసుకొని, ఇరు పక్షాలపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వివాదాలను "తానే తీర్చేస్తున్నట్లు" వ్యవహారిస్తున్నారని ఆరోపించారు.. ఇది చట్టపరంగా , పోలీసు వ్యవస్థ అధికారాన్ని దుర్వినియోగం చేయడమే. ఇది ప్రజల న్యాయ పరిరక్షణ హక్కులను దెబ్బతీసే చర్య. అభివర్ణించారు. సీనియర్ నాయకుడు శ్రీ వలి పట్ల సీఐ ప్రవర్తన పూర్తిగా అప్రజాస్వామికమైనది. ఆయన్ని బెదిరించడమే కాకుండా, స్వయంగా కొట్టడానికి వెళ్లిన చర్యను ఖండించారు. ఇది మానవ హక్కుల ఉల్లాంఘనా చర్య అన్నారు. సీఐ రాజేంద్ర యాదవ్ పై తక్షణ క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధమైన "సివిల్ కేసుల పరిష్కారాలు" గురించి విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలి వలి మీద జరిగిన బెదిరింపు, దాడి చర్యపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి విచారణ పూర్తయ్యేంతవరకు సదరు అధికారిని విధుల నుంచి తప్పించాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తాము అని హెచ్చరించి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ (యమ్. యల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి టి.యస్. వలి , రాష్ట్ర నాయకులు వేమన, జిల్లా నాయకులు పరశురాముడు, వినోద్ కుమార్,షాష వలి, రాము, ఐసా జిల్లా అధ్యక్షుడు శివ కుమార్, జిల్లా కార్యదర్శి బలకృష్ణ, నాయకులు భీమేష్, ప్యారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క రైతు ఈ ఖరీఫ్ సీజన్‌లో పిఎండిఎస్‌తో నవధాన్య సాగు చేయాలి

- అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రభాకర్ రెడ్డి
- ప్రకృతి వ్యవసాయ ఛాంపియన్ రైతులకు సన్మానాలు



**వేముల మే 12:-** ప్రతి ఒక్క రైతు ఈ ఖరీఫ్ సీజన్ లో పిఎండిఎస్ తో నవధాన్య సాగు చేయాలని అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక దుగ్గన్న గారి పల్లి గ్రామంలో ఖరీఫ్ పంటలు ప్రణాళిక లో భాగంగా అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రభాకర్ రెడ్డి గ్రామ సంఘం మహిళా రైతుల ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ప్రకృతి వ్యవసాయం అమలు సూచనలు అవగాహన కల్పించి ప్రతి ఒక్క రైతు ఈ ఖరీఫ్ సీజన్లో పిఎండిఎస్ తో నవధాన్య సాగు చేయాలని మరియు ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలియజేయడం జరిగింది.అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ..ప్రకృతి వ్యవసాయంలో కషాయాలు తయారీ,జీవన ఎరువులు తయారీ లో మహిళా రైతులు చురుకుగా పాల్గొనాలన్నారు.ప్రకృతి వ్యవసాయంలో ఛాంపియన్ రైతులు మహిళ సాధికార రైతులు ప్రకృతి వ్యవసాయం ఆదర్శ రైతులను గుర్తించి దుస్సాలువ,పూల మాల తో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు డ్వాక్రా సంఘ మహిళలు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరంగా ముందుకు తీసుకువెళ్లాలని,మహిళలు ఆదర్శంగా చేసుకొనిప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని,ఇంటి ఆవరణలో పెరటి తోటలు పెంచుకోని పురుగు మందులు వాడని కూరగాయలు పండించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, మెంటర్ ఉమాదేవి,యూనిట్ ఇంచార్జ్ అంజన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, వెంకటేశ్వర్లు, మోడల్ మేకర్ శ్రీనివాసులు, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, క్లస్టర్ కోఆర్డినేటర్స్ నాగేశ్వరి,గ్రామ సమాఖ్య అసిస్టెంట్ గంగ సౌజన్య,ఆదర్శ రైతులు,ఆశ వర్కర్ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి: మంత్రి సవిత



**పెనుకొండ మే 22:-** నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని మంత్రి సవితమ్మ అన్నారు. రేపు పెనుకొండ లోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో మెగా జాబ్ మేళాను ప్రారంభిస్తున్నామన్నామని . నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో 60 కంపెనీలో పాల్గొని దాదాపు2000 మందికి కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మెగా జాబ్ మేళాలో , ఫ్లిప్ కార్ట్, హెటేరో డ్రగ్స్ , కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, లాంటి 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /M. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని మంత్రి సవితమ్మ తెలిపారు..

# సికిల్ సెల్ ఎనీమియా కార్యక్రమం



**తొండూరు మే 12:-** మండల పరిధిలోని స్థానిక తొందూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం యందు డాక్టర్ ఆరిఫుల్లా మరియు మండల విద్యా శాఖ, హాస్టల్ సంక్షేమ అధికారి , అంగన్వాడీ సూపర్వైజర్ మరియు వైద్య సిబ్బంది తో కలిసి సికిల్ సెల్ ఎనీమియా గురించి శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. సికెల్ సెల్ ఎనీమియా అనేది ఎర్రరక్త కణాలకు వచ్చేవ్యాధి, జన్యుపరమైనవి , కొడవలి ఆకారం లో ఎర్ర రక్త కణాలు మారడం వలన గుండెకు మరియు ఇతర అవయవాలకు రక్త సరఫరా నిదానిచడం వలన రక్త హీనత ఏర్పడుతుంది అలాగే ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఎక్కువ. ఈ రక్త కణాలు జీవిత కాలం కూడా తగ్గిపోతుంది తద్వారా రక్తహీనత,అంటువ్యాధులు ఎక్కువ సోకడం, అస్వస్థత, చాతీ నొప్పి, కీళ్ళు నొప్పులు,ప్లీహం పెరుగుట,వ్యాధినిరోధక శక్తి తగ్గడం ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది, నడుము నొప్పి, వెన్ను నొప్పి, పొత్తికడుపులో నొప్పి లాంటి లక్షణాలు కలిగివుంటారు. భార్య,భర్తలు ఈ వ్యాధి కల్గి ఉన్న యెడల పిల్లలకు వచ్చే అవకాశం ఎక్కువ, భారత దేశం లో 17 రాష్ట్రాలలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ గా ఉంది ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో వ్యాధి తీవ్రత ఎక్కువ గా ఉంది. దీనిని నివారించడానికి మొదట గిరిజన జనాభా ఎక్కువగా వారికి ముఖ్యంగా 5 నెలల నుండి 40 సంవత్సరాల వయస్సు వారికి పరీక్షలు చేయించాలి. వివాహానికి ముందు, గర్భస్థ సమయం లో , గర్భిణికి పాజిటివ్ అనితేలితే భాగస్వామికి రక్త పరీక్షలు చేయించాలి. గుర్తించిన రోగులకు క్రమము తప్పకుండా చికిత్స, రక్త మార్పిడి, ఎముక మజ్జ మార్పిడి లాంటి మార్పిడి లాంటి చికిత్సలు అవసరమవుతాయి. అంగన్వాడీ కేంద్రాల యందు తల్లులకు, పాఠశాలల విద్యార్థులకు , వసతి గృహాల యందు, మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఈ వ్యాధి నివారణ అన్ని శాఖల సహకారం అవసరమని తెలిపారు, ప్రభుత్వం అందించే ప్రయోజనాలు ఉచిత పరిశోధనలు,చికిత్స,ఉచిత రక్త మార్పిడి,ఉచిత రైలు, బస్ ప్రయాణం, వికలాంగుల ప్రజనాలు పరీక్షలో ప్రత్యేక రాయితీలు,విద్యలో రిజర్వేషన్లు లాంటివి అందిస్తుంది. ఈ శిక్షణ కార్యక్రమము లో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ,,హాస్టల్ సంక్షేమ అధికారి ఉమర్ ఫరూక్, సూపర్ వైజర్ శశికళ ,ఆరోగ్య కార్యకర్తలు పుల్లమ్మ, శుక్రూమొదలగు పాల్గొన్నారు.

# డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు చైర్మన్ పదవి

- హర్షం వ్యక్తం చేసిన జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్



**వేంపల్లి మే 12:-** జన సేన పార్టీ నాయకులు డా.పసుపు లేటి హరి ప్రసాద్ ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైనందుకు ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత,ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో విడత నామినేటెడ్ పదవులకు సంబంధించి 22 కార్పొరేషన్ సంస్థలకు చైర్మన్ల నియామకం చేపట్టిందని ఇందులో భాగంగా టిడిపికి 16,జనసేన పార్టీకి 3, బిజెపికి 1, అమరావతి జేఏసీ కి 2 కేటాయించా రని తెలిపారు.వీటిలో ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా డా.పసుపు లేటి హరి ప్రసాద్ నియమితులైనందుకు డా.దాసరి రవిశంకర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హరి ప్రసాద్ జనసేన పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీకి చేసిన సేవలను పార్టీ అధ్యక్షు డు,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గుర్తించి హరిప్రసాద్ కు చైర్మన్ పదవి ఇచ్చినందుకు పవన్ కళ్యాణ్ కు ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వానికి రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**పెనుకొండ మే 12:-** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ పల్లా శ్రీనివాస్ ప్రజా జీవితంలో నిబద్ధత ఎందరికో ఆదర్శనీయం. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆనాటి ఆరాచక ప్రభుత్వంపై మీరు చేసిన పోరాటం అద్వితీయం.పార్టీ అధ్యక్షునిగా ఆయన సేవలు అసామాన్యం, రాజకీయ జీవితం ఎందరికో మార్గదర్శకం అని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో శత వసంతాల పాటు ఆనందంగా జీవించాలని శుభాకాంక్షలు తెలియచేసిన మంత్రి సవితమ్మ . ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నర్సులకు సన్మానం



**పులివెందుల మే 12:** ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా సోమవారం పులివెందుల హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ నేసే జాన్ పాల్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వేంపల్లి నందు కడప జిల్లా చైర్మన్, డాక్టర్ డేవిడ్ కళ్యాణ్ రాజ్. పాల్గొని నర్సులు అందరిని ఘనంగా శాలువాలతో సర్టిఫికెట్లతో సత్కరించడం జరిగినది అలాగే ఉత్తమ నర్సులుగా 6 మందిని ఎంపిక చేసి వారికి మెమెంటోలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి ఎల్ శేఖర్, ఎన్ బి ఎస్ యు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుగ్నుప్త, సీనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా టీం ప్రొద్దుటూరు నియోజకవర్గ చైర్మన్, అరికొండ ప్రతాప్, మండల డైరెక్టర్, కే రామచంద్ర, జమ్మలమడుగు నియోజకవర్గ మహిళా చైర్మన్, రాణి, మొదలగు వారు పాల్గొన్నారు..

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28 వినతులు: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి మే 12:-** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 28 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా ఐదు మంది తమ సమస్యలు తెలుపగా, 23 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునిసిపల్ పార్క్ వెనుక ప్రాంతంలో చెత్త వాహనం సక్రమంగా వచ్చేలా చూడాలని, పూల మార్కెట్, సున్నపు వీధిలో ఆక్రమణలు తొలగించాలని, రాజీవ్ నగర్ లోని మసీదు వద్ద నీటి వసతి కల్పించి, మొక్కలు నాటించాలని, చేపల మార్కెట్ వద్ద శుభ్రంగా ఉంచాలని, కొంకచెన్నాయ గుంటలో అక్రమంగా వేసిన యు డి ఎస్ తొలగించాలని, వరదరాజ నగర్ పాచిగుంట వద్ద సక్రమంగా నీరు రావడం లేదని, గతంలో ఇంటికోసం డబ్బులు కట్టామని ఇళ్ళైనా, డబ్బులు ఇప్పించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, డి.ఈ.లు, ఏసిపిలు ఉన్నారు.



# దుర్గ భవాని ఆలయ నిర్మాణానికి భూమి పూజ




**పత్తికొండ మే 12:-** దుర్గా భవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ ఆర్టిసి డిపో ఎదురుగా ఉన్న కొండపై ఆలయ నిర్మాణానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొని ఆలయ నిర్మాణానికి పూజలు నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ని కలిసిన బీటెక్ రవి



**విజయవాడ మే 12:-** ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) .ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని నారా లోకేష్ ని కొరడమైనది.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి మే 12:-** శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లిని సోమవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దర్శించుకున్నారు. సోమవారం సున్నపు కుండలు వేషాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఈఓజయకుమార్,అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మన గ్రామ దేవత గంగమ్మ జాతర భక్తుల సంతోషాల మధ్య కోలాహాలంగా జరగాలని కోరుకుం టున్నాను. భక్తులకు, తిరుపతి నగర ప్రజలకు ఎలాంటి అవాంత రాలు లేకుండా చూడాలని ఆలయ అధికారులను కోరారు.

# సిఎఫ్‌సి చికెన్ ప్రారంభం...

**కడప మే 12 :-** నగరంలోని నెహ్రూ పార్క్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సి ఎఫ్ సి చికెన్ సిఎఫ్సి చికెన్ ను సోమవారం ప్రముఖ ఆడిటర్ ప్రముఖ ఆడిటర్ లయన్ కాసింఖాన్ ప్రారంభించారు.షాప్ యజమానులు మహమ్మద్ షఫీ, శివారెడ్డిలు మాట్లాడుతూ మా షాపు వద్ద వెరైటీ చికెన్ ఐటమ్లతో పాటు శాకాహారంతో కూడినటువంటి పదార్థా లను కూడా నాణ్యమైన తయారుచేసి ప్రజలకు అందిస్తామని వారు తెలిపారు. మా వద్ద ఐస్క్రీమ్, చికెన్ వింగ్స్, చికెన్ లాలీపాప్స్, స్మూత్ డ్రింక్స్, మష్రూమ్స్, పకోడీ,పదార్థాలను సరసమైన ధరలకే అందిస్తామని తెలిపారు. టిడిపి నగర ఉపాధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

**- జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**

**కడప మే 12:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యా దుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో చైత్ర పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**యాడికి మే 12 :-** యాడికి మండలంలోశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో చైత్ర పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం ఇరవై ఒక్క దంపతుల చేతుమీదుగా నిర్వహించడం మహా మంగళహారతి పంచామృతాభిషేకం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది అంతా యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు

## సరోజమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వరలక్ష్మి

**ఓబులవారిపల్లి మే 12 :-** ఓబులవారిపల్లి మండలం ముక్కు వారి పల్లి పంచాయతీ లో ఉండు అమృత వారి పల్లి గ్రామానికి చెందిన జొన్నగడ్డల. సరోజమ్మ ఆకస్మికం గా మృతి చెందడంతో టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి మొక్క వరలక్ష్మి ఆమె భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మేఘాల మంచికి మానవత్వానికి ప్రతి పని ఆకస్మిక మరణం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు స్థానిక ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**కడప రూరల్ మే 12:-** నూర్ భాషా దూదాకుల ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టెన్త్ ఇంటర్మీడియట్ లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి హాజరై విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల సంఘీలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు విద్యార్థుల పట్ల ప్రతిభ కనబరిచిన వారికి మరిన్ని సంక్షేమ పథకాలను అందజేశాల చూస్తామన్నారు విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని మంచి ఉత్తర స్థానం విద్యార్థులు వచ్చేలా చూడాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా, ఖాదర్బాషా, అక్బర్, నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప మే,12:-** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పీ సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు తట్టు పరంబోకు స్థలాలలో చిరు వ్యాపారాల పేరుతో శాశ్వత కట్టడాలు

**● ధృతరాష్ట్రుని పాలనలో రెవెన్యూ ఇరిగేషన యంత్రాంగం**



**ఓబులవారిపల్లి మే 12 :-** ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై ప్రధాన రహదారి కొర్లకుంట విద్యుత్ సబ్స్టేషన్ వెనుక భాగాన చెరువు తట్టు పోరంబోకు భూములు రోజు రోజుకు గజం స్థలం కూడా ఖాళీగా దొరకపోవడంతో కొందరు అత్యాశపరులు చిరు వ్యాపారులు పేరుతో తాత్కాలికంగా బంకులు పెట్టుకుంటూ ఉండేవారు ఈ నేపథ్యంలో కొంతమంది బడాబాబులు శాశ్వత కట్టడాలకు తెర లేపారు అటు అంగ బలం ఇటు ధన బలం రాజకీయ పరపతి ఉండడంతో రెవెన్యూ అధికారులు కూడా చూసి చూడనట్లు ఏమి చేయలేక అటు ఇరిగేషన్ ఇటు రెవెన్యూ శాఖ ధృతరాష్ట్రుని పాలనలో ఆలయాపన చేస్తూ విధులు నిర్వహిస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు ఏది ఏమైనా మాకు అండదండలు ఉందా ఏంటో కొందరు రాజకీయ నాయకులు చెబుతున్నారని ఎక్కడ చూసినా గుసగుసలు వినపడుతున్నాయి ఇలాగా పలుచోట్ల ఇంటి స్థలాలు భూములలో అక్రమ లేఅవుట్లు వేయించుకుని అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని అభియోగాలు ఆరోపణలు లేకపోలేదు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు జిల్లా యంత్రాంగం చూపి అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని అటు ప్రజలు ఇటు ప్రజాసంఘాల నాయకులు అధికారులను కోరుతున్నారు

## సాంకేతిక లోపం.. దూదేకుల కులానికి శాపం

**● నూర్ భాషా సంఘం అధ్యక్షులు లెనిన్ బాబు**



**ఉరవకొండ మే 12:-** ప్రభుత్వ సాంకేతిక లోపం కారణంగా వేలాదిమందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారంటూ, లెనిన్ బాబు ఆరోపించారు. తక్షణమే సైట్ ను పునర్ధరించి లబ్ధి చర్యలు తీసుకోవాలని నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు లెనిన్ బాబు ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీ కేటగిరీలో తక్షణమే బీసీ బీ దూదేకుల ఆప్షన్ పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలి నూర్ భాష సంఘ అధ్యక్షులు. లెనిన్ బాబు మైనారిటీ సంక్షేమ పథకాల అమలులో సాంకేతిక లోపం కారణంగా దూదేకుల ముస్లిం సమాజం తీవ్రంగా నష్టపోతున్నారని ఆసంఘం అధ్యక్షులు లెనిన్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడు తూ సైట్ ను . తక్షణమే పునరుద్ధరించాలని లెనిన్ బాబు ప్రభుత్వాన్నికోరారు.మైనారిటీ సబ్సిడీ రుణాలు, మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలు, మైనారిటీ కోటాలో కో-ఆప్షన్ సభ్యత్వం, షాది తోఫా వంటి ముస్లిం మైనారిటీలకు అందాల్సిన ప్రయోజనాలలో దూదేకుల/నూర్ బాషా సమాజం పదేపదే నిర్లక్షానికి గురిఅవుతుంది. వివక్షను ఎదుర్కొంటోంది. ఈ సమస్యలను ప్రతిసారి పోరాటాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తాత్కాలిక పరిష్కారాలు సాధించినప్పటికీ, అధికారుల వలన మళ్లీ అదే తప్పిదాలు పునరావృతం అవుతున్నాయి . సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి.ప్రస్తుతం, మైనారిటీ సబ్సిడీ రుణాల కోసం రూపొందించిన ఆన్లైన్ ఓబీఎమ్ఎమ్ఎస్ వెబ్సైట్లో మైనారిటీ రుణాల కేటగిరీ లో బీసి బీ దూదేకుల, లద్దాఫ్, పింజారీ/నూర్ బాషా, వంటి బీసీ-బీ కేటగిరీలోని మైనారిటీ కులాలకు సంబంధించిన ఆప్షన్ డిస్ప్లే కాకపోవడం వల్ల లక్షలాది దూదేకుల యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.173 కోట్లతో 15,000 మంది లబ్దిదారులకు 50% సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తున్నప్పటికీ, సాఫ్ట్వేర్ లోపం కారణంగా దూదేకుల సమాజం ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మైనారిటీ సబ్సిడీ రుణాల ఆన్లైన్ పోర్టల్లో దూదేకుల/నూర్ బాషా ఆప్షన్ను తక్షణం జోడించి, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలి. దరఖాస్తులు చేసుకోవటానికి సమయం పొడిగించాలి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సాఫ్ట్వేర్లో అవసరమైన మార్పులు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, దూదేకుల/నూర్ బాషా సమాజానికి న్యాయం చేయాలని కోరుతున్నాము.

## మొలకల పున్నమిలో పాల్గొన్న ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,విదేశీయులు

**● విదేశీయులను ఆకట్టు కున్న మొలక పున్నమి**



**వేముల మే 12:-** వేముల మండల పరిధిలోని స్థానిక దుర్గన్నగారి పల్లి గ్రామంలో మొలకల పున్నమి కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు విదేశీయులు పాల్గొన్నారు. అందులో భాగంగా జర్మనీ దేశీయులు జూలీ తుమ్లక్,తిమ్ ఎక్కుమ్యన్,డా,చంద్రశేఖర్ బి.రాడార్ ప్రకృతి వ్యవసాయ విధానములో పంటలను సాగు చేస్తున్న మహిళా రైతులు అనుసరిస్తున్న పద్ధతులను సందర్శించడానికి విచ్చేసిన విదేశీయులకు దుగ్గన్నగారి పల్లె మహిళా రైతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలు విదేశీయులకు మన భూ భాగంలో ప్రకృతి పరంగా పూసిన పువ్వులతో అల్లిన పూల కుచంతో ఆహ్వానించి భారతీయ సంస్కృతితో హారతి ఇచ్చి కోలాటం కళా నృత్యంతో స్వాగతించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానములో ఘనజీవామృతం, జీవామృతం తయారు చేయు విధానము,ఖాళీగా ఉన్న బీడు భూముల్లో (పిఎండిఎస్) నవధాన్యాల పద్ధతి 25 రకాల విత్తనాలను విత్తన గుళికలు తయారుచేసి విత్తించడం జరిగింది. భారతీయ సంస్కృతి వ్యవసాయంలో రైతులు నిర్వహించే మొలకల పున్నం పండుగ ప్రాముఖ్యతను మహిళా రైతులు వివరించారు,మొలకల నవధాన్యాలను వారు తిలకించారు.పండగ విశిష్టత 365 రోజులు భూమిని పచ్చగా కప్పి ఉండాలని మలకల పున్నం ఘనంగా నవధాన్య సాగును ప్రారంభిస్తున్నారు.365 రోజులు పంటలు బాగా రావాలని ఈ పండగ జరుపుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ జెసి శివారెడ్డి,అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రభాకర్ రెడ్డి, డీపీఎం ప్రవీణ్ కుమార్, అడిషనల్ డీపీఎం వసంత కుమారి,అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు,డా.సందీప్,సోహెల్,మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి,కమ్యూనిటీ కో ఆర్డినేటర్ నాగేశ్వరి,గ్రామ సర్పంచ్ చెన్నారెడ్డి,రైతులు మండల వెలుగు సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,వ్యవసాయశాఖ సిబ్బంది డ్వాక్రా మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీపై ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

**● ఎస్పీకి ఫిర్యాదు చేసిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్**



**కడప మే 12:-** ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ సోమవారం ఎస్పిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పహల్గాం నందు ఉగ్రవాదులు భారత అమాయకుల ప్రాణాలు తీసిన అనంతరం మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర పేరుట పాకిస్థాన్లో దాగి ఉన్న ఉగ్రవాదులను ఏరిపారేయడంలో భారత త్రివిధ దళాల కీలక పాత్ర పోషించారని నేడు కొంతమంది అందులోను మన కడప నగరం లో భారత సారథ్యం వహిస్తున్న వారు నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. అలాంటి దేశద్రోహుల పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని తెలిపారు భారత దేశ సార్వభౌమాధికార ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఎస్పిని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జాతీయ నాయకులు బత్తల పవన్ కుమార్,ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, కార్యదర్శి ఓబులయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ

**కర్నూలు మే 12:-** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ లో "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు.అలాగే ఎన్ని కేసెస్ లలో బెల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాం, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, శ్రీమతి ఏ. సులోచన , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు... అండగా ఉంటాం: మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్



**పుట్లూరు మే 12:-** వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. సోమవారం మండలంలోని కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి గ్రామాల్లో సోమవారం గ్రామాల్లో ఆయన పర్యటించారు కోమటికుంట్ల గ్రామంలో టిడిపి నాయకుల దాడిలో హత్యకు గురైన ఎరికలయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం గరుగుచింతలపల్లి గ్రామంలో టిడిపి కార్యకర్తల దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి కార్యకర్త పెద్దన్నను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కక్ష్యలకు దూరంగా ఉండాలన్నారు.ప్యాక్షన్ వల్ల భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అభివృద్ధి చేసి ప్రత్యర్థుల ముందు తమ గొప్ప నిరూపించుకోవాలి కానీ అధికార దుర్వినియోగం చేసి ప్రత్యర్థులపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో దాడులు అధికమయ్యాయని విమర్శించారు. అధికారం ఉంది కదా అని చట్ట వ్యతిరేకంగా నడుచుకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంపై పోలీస్ అధికారులతో మాట్లాడి బాధితులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి రాఘవరెడ్డి, సర్పంచులు రామకృష్ణారెడ్డి, ఓబులేసు, రామ్మోహన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విష్ణు నారాయణ, శింగనమల ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరాయుని పేటకు రోడ్డు మంజూరు చేయండి

● జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేకి మాసూలు చంద్రమోహన్ వినతి



**అనంతపురం మే 12:-**జిల్లాస్థాయి గ్రామ సమస్యల పరిష్కార వేదిక గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్డీవో వివిధ జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుండి సమస్యలు వినతు లు స్వీకరించడం జరిగినది.అందులో భాగంగా సింగనమల మండల టిడిపి నాయకులు సింగనమల పంచాయతీలోని గోవిందరాయిని పేట గ్రామానికి,రాచేపల్లి రోడ్డు నుండి గోవిందరావుపేట గ్రామం వరకు తారు రోడ్డు మంజూరు చేయవలెనని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాసూలు చంద్రమోహన్ బిసి నాయకులు టివిస్టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది

# మహిళ పారిశుద్ధ్య కార్మికులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

**ఆళ్ళగడ్డ మే 12:-** పట్టణంలోని మునిసిపాలిటీలో పనిచేస్తున్న మహిళ పారిశుధ్య కార్మికులకు ఆళ్ళగడ్డ పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు వినోద్ కుమార్ వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. పట్టణంలోని మునిసిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఆవోపా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దాత తొమ్మంద్రు వినోద్ కుమార్ తండ్రి బలరామయ్య జ్ఞాపకార్థం మహిళా పారిశుధ్య కార్మికులకు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో (కూల్ పాట్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలువాల చరణ్ మాట్లాడుతూ దాత వినోద్ కుమార్ తండ్రి జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు కూల్ పాట్స్ పంపిణీ చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. వేసవికాలంలో ఈ వాటర్ బాటిల్స్ పంపించడం వల్ల పరిశుద్ధ కార్మికులు చల్లనీళ్ళను తాగి వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఆవోపా సంఘ నాయకులు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దాత వినోద్ కుమార్ శాశ్వత సేవా నిధికి ఇచ్చిన మొత్తానికి వచ్చిన వడ్డీతో దాతకోరిన రోజున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామన్నారు. ఈ కార్యక్రమం మహిళా పారిశుధ్య కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆవోపా సభ్యులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

**ఆళ్ళగడ్డ మే 12:-**ఆళ్లగడ్డ మునిసిపాలిటీ పరిధిలోని పడకండ్ల మిద్దెలు కాలనీలో సోమవారం బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మిద్దెలు కాలనీలో ఎలికంటి రామయ్య ప్రతిష్టించిన బుద్ధ విగ్రహానికి బుద్ధ జయంతిని పురస్కరించుకొని క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను వివరించారు. ప్రతి ఒక్కరు గౌతమ బుద్ధుని ఆదర్శంగా తీసుకొని జీవించాలన్నారు. అనంతరం పడకండ్ల హెచ్పీఎం పాఠశాలలో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. అలాగే బాటసారులకు మజ్జిగ, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామదండు పుల్లయ్య, ముని రామకృష్ణ, రామకోటి, శ్రీపతి, మద్దిలేటి, వజ్రాలు, మార్కండేయులు, రమేష్, గోపాల్ పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం: ఎమ్మెల్సీ ఇసాక్ బాష



**నంద్యాల మే 12:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యకాండ, అవినీతి, మోసం, దుర్మార్గపు చర్యలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వారి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఎమ్మెల్సీ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఆధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాకా బాష మాట్లాడుతూ....రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా సంవత్సర కాలం అయ్యిందని, అయితే వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, హామీలను, సూపర్ సిక్స్ పథకాలను ప్రక్కకు పెట్టి దౌర్జన్యాలు, దుర్మార్గాలకు తెరతీశారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. ఇటీవల మాజీ మంత్రి విడుదల రజనిపై సీఐ సుబ్బరాయుడు చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మాజీ మంత్రి అని కనీస గౌరవం లేకుండా మహిళ అనే మర్యాధలేకుండా దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గమైన చర్యలన్నారు. అలాగే కల్పన అనే దళిత మహిళలను తెల్లవారు జామున అరెస్ట్ చేసి, కోర్టులకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. ఇటువంటి కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజల ముందు ఎండగట్టే చర్యలు చేపడతామని, ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, నంద్యాల YSRCP జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, నంద్యాల జిల్లా YSRCP అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్,మాజీ APSPDCL డైరెక్టర్ డా. శశికళ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ మోహన్, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, సాయిరాం రెడ్డి, రహంతుల్లా, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్. తదితరులు పాల్గొన్నారు

# పొల్యూషన్ అధికారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ



**నంద్యాల మే 12:** నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఎ.ఎం.పి.ఎల్. ఫ్యాక్టరీల యాజమాన్యంతో కుమ్మక్కై 400 మంది రైతులు కడుపు కొడుతున్న పొల్యూషన్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ కోరారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ.నంద్యాల జిల్లాలో కొలిమిగుండ్ల వద్ద ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలు. ఏ ఎం పి ఎల్ సిమెంట్ ఫ్యాక్టరీల నుండి వస్తున్న కాలుష్యం ఫ్యాక్టరీ పరిసరాలు ఉన్న వందలాది మంది రైతులు పొలాలలో అనేక రకాల పండ్ల తోటలు వేసుకుని జీవిస్తున్నారని సిమెట్రీ ఫ్యాక్టరీలో వస్తున్న పొల్యూషన్ వల్ల పంట దిగుబడి రాక కోట్ల రూపాయలు రైతుల నష్టపోతున్నారని ఆవేదనగా తెలిపారు. జిల్లా పొల్యూషన్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డికి స్థానిక రైతులు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఫ్యాక్టరీ యజమాన్యంతో కుమ్మక్కయి లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని అన్నదాత వైపు మాట్లాడకుండా ఫ్యాక్టరీల యాజమాన్యం వైపు మోకాలు వడ్డడం దుర్మార్గమని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినా గాని ఈఈ దుర్మార్గమైన చర్యల వల్ల ఉన్నతాధికారులు కూడా పట్టించుకోవడం బాధాకరమని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కొలిమిగుండ్ల మండలంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించవలసి వస్తుందని పై నాయకులు తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాల ఊరేగింపు..

**గడివేముల మే 12:** మండలం పరిధిలోని కరి మద్దెల గ్రామంలో శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్ పై ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా మేళతాళాల మధ్య వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామంలో శ్రీకృష్ణుని దేవాలయంను గ్రామస్తులు సర్వాంగ సుందరంగా నిర్మిస్తున్నారు. ఈనెల 29, 30 ,31 తేదీలలో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడానికి గ్రామ పెద్దలు ముహూర్తం నిర్ణయించారు . గ్రామానికి చెందిన రామకృష్ణ , భాగ్యలక్ష్మి దంపతుల దాదాపు 22 సంవత్సరాల క్రితం హైదరాబాదులో స్థిరపడ్డారు. తమ గ్రామంలో తమ ఇష్ట దైవమైన శ్రీకృష్ణుని గుడి నిర్మాణం జరుగుతుందని తెలుసుకున్నారు. ఈ క్రమంలో తను పుట్టి పెరిగిన గ్రామానికి ఎంతో కొంత రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని భావించారు. దీంతో రామకృష్ణ, భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో దాదాపు పది లక్షల వ్యయంతో శ్రీకృష్ణుడు, సత్యభామ, రుక్మిణి, గోవు, పంచలోహ విగ్రహాలను తమిళనాడులో ప్రత్యేకంగా తయారు చేయించారు. ఆ తర్వాత ఉత్సవ విగ్రహాలను గ్రామానికి తీసుకొచ్చే కార్యక్రమం చేపట్టారు. తొలిసారి ఉత్సవ విగ్రహాలు గ్రామానికి రావడంతో ట్రాక్టర్ పై నుంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు టెంకాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రతిష్ట సందర్భంగా శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవం శాస్త్రోతకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రామకృష్ణ చదివిన 1994బి95 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహితుడైన రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. రామకృష్ణ కుమారుడు మనీష్ వెంకట్, కూతురు క్రితిక, తోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# దరూరు పుల్లయ్య మృతికి అనంత సంతాపం



**అనంతపురం మే 12 : -** అనంతపురం మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య మృతికి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం బళ్లారిలో దరూరు పుల్లయ్య అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్‌లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన దరూరు పుల్లయ్య మరణం జిల్లాకు తీరనిలో టని తెలిపారు. హంద్రీనీవా జల సాధన కోసం దరూరు పుల్లయ్య కృషి చేశారని పేర్కొన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో దరూరు పుల్లయ్య కీలకంగా వ్యవహరించారని, పార్లమెంట్ స్థాయిలో గళమెత్తారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# రోడ్ టాక్స్ కట్టని వాహనాలకు జరిమానా



**డోన్ మే 12 :**డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ వాహనాల తనిఖీల్లో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రోడ్ టాక్స్ చెల్లించకుండా హైదరాబాద్ నుండి మైసూర్ వెళ్తున్న ఛత్తిస్గడ్ రాష్ట్రానికి చెందిన మినీ వాన్ కు 61,410/- రూపాయలుఅలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన గూడ్స్ వెహికల్ కు 11,900/- రూపాయలు వీటితోపాటు కర్నూల్ మరియు నంద్యాల జిల్లాలకు సంబందిం చిన ఆరు ఓవర్లోడ్ తో పట్టుబడిన లారీలకు 3,24,000/- రూపాయలు జరిమానా విధించడం జరిగినది అన్ని వాహనాలకు కలిపి 3,97,310/- జరిమానా విధించడం జరిగినది, ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు దేశంలోని ఏ రాష్ట్రంలో అయినా రోడ్డు టాక్స్ కట్టి వాహనాలు నడుపుకోవాలని లేదంటే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

# ఎంపీ బైరెడ్డి శబరికి ధన్యవాదములు

● కాశ్మీర్లో అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థులు

**నంద్యాల మే 12 :** ఆంధ్రప్రదేశ్ కు చెందిన 8 మంది అగ్రికల్చర్ విద్యార్థులు కాశ్మీర్ లో చదువుతూ ఇటీవల భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం లో మమ్ము కాశ్మీర్ నుంచి మా స్వస్థలాలకు పంపే చర్యలు తీసుకోవాలి మేము నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఫోన్ చేశామని, ఎంపీ శబరి మేడం కూల్ గా స్పందించి కేంద్ర ప్రభుత్వం ద్వారా మీకు సహాయం చేస్తానని హామీ ఇవ్వడమే గాక కేంద్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదించి మమ్మల్ని కాశ్మీర్ నుంచి ఢిల్లీ కి చేర్చి మాకు అన్ని వసతులు కల్పించి మా స్వస్థలాలకు వెళ్లేందుకు చార్జీలు కూడా ఇచ్చారని మాకు సహాయం చేసిన నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరికు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతు న్నామని కాశ్మీర్‌లో అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థులు సోషి యల్ మీడియాకు వీడియోను సోమవారం సాయంత్రం పంపారు.



# భారత సైన్యం చేసిన పోరాటానికి అవమానం

● ఒక్క ట్వీట్ తో ప్రతీకార చర్య విరమణ సరికాదు ● దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలి ● దేశమంతా ఇందిరా గాంధీని జ్ఞాపకం చేసుకుంటున్నారు ● రాజకీయ నాయకుడిగా కాదు భారతీయుడిగా మాట్లాడుతున్నా ● ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు, దేశ ప్రజల ఆవేదన చెప్తున్నా ● ట్రంప్ ట్వీట్‌కి యుద్ధం ఎందుకు ఆపాల్సి వచ్చిందో చెప్పాలి ● పహల్గామ్ లో చనిపోయిన జవాన్ల తల్లుల ఆత్మ క్షోభిస్తుంది ● రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, మే 12:** మన సైన్యం చేసిన పోరాటానికి, జరిగిన అవమానం ప్రతీకార చర్య ఎటువంటి రూపం దాల్చక ముందే అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేసిన ఒక ట్వీట్ తో మోడీ యుద్ధం విరమణ చేశారని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాద దాడి తరువాత సైన్యం తిరిగి దాడి చేస్తుంటే ఒక ట్వీట్ ద్వారా ఎలాంటి చర్చలు లేకుండా ఎందుకు ఆపారో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పహల్గామ్ సంఘటన తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వానికి సంఘీభావం చెప్తూ కఠినచర్యలు ఉండాలని కక్ష సాధింపుగా వివక్ష పూరితంగా ఆ ఘటన దేశాన్ని కదిలించివేసిందన్నారు. ముక్తకంఠంతో దేశ ప్రజలు ఆ దాడిని ఖండించిందని గుర్తు చేశారు. సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మీద దేశమంతా మన త్రివిధ దళాలను హర్షిస్తూ అభినందనలు తెలిపారు.యుద్ధాన్ని ఒక ట్వీట్ తో విరమించి దేశ సౌత్రబౌమత్రానికి ప్రశ్నార్థకంగా చేశారన్నారు. ఇప్పుడు దేశమంతా ఇందిరా గాంధీని జ్ఞాపకం చేసుకుంటున్నారని అన్నారు. ఇందిరా గాంధీ ఆనాడు మా దేశ సమస్య పరిష్కారంచేసుకోగలం, బయటి దేశాలు ఇందులో భాగస్వామ్యం అవసరం లేదని ఆమె తేల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ నాయకుడిగా కాకుండా భారతీయుడిగా మాట్లాడుతున్న ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదని, దేశ ప్రజల ఆవేదన చెప్తున్నానన్నారు. మనం ఊచకోత కు గురై దాయాది దేశాన్ని కట్టడి చేసే లోపల మాటలకే పరిమితమై చర్యలు ఒక ట్వీట్ తో ఆగిపోయాయని ఆవేదన ప్రజల్లో కన్పిస్తుందన్నారు. ఆనాడు సైనికులను చంపితే అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ని మౌనంగా ఎందుకు ఉన్నారు? అసమర్థుడువా నాది మోదీ నాది 56 ఇంచుల ఛాతి అని చెప్పిన ప్రధాని ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం పక్షాన దేశ సరిహద్దుల్లోఉన్న సైన్యానికి మద్దతుగా ర్యాలీలు చేపట్టాం అన్నారు. భారత ఆర్మీకి శాసన సభ్యుల నెల జీతం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు మేము మద్దతు ఇచ్చామని తెలిపారు. దేశాన్ని అవమాన పరిచే విధంగా ఒక ట్వీట్ తో ఆగిపోయిందన్నారు. దేశ ప్రజలను కలిచివేసిందన్నారు. డామేజ్ కంట్రోల్ చేసుకోవడానికి నిన్న త్రివిధ దళాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, తాము ఎక్కడెక్కడ అటక్ చేసామో చెప్పే ప్రయత్నం చేశారని అన్నారు. సరిహద్దును కాపాడు కోవడంలో ఎలాంటి రాజకీయాలు లేవన్నారు. సరిహద్దు భద్రతపై భారతదేశమంతా ముక్తకంఠంతో ఐక్యంగా ఉంటుందన్నారు. దేశ సౌరబౌమత్వంపై రాజకీయాలు లేవన్నారు. గతంలో మోడీ అనేక రకాలుగా మన్మోహన్ సింగ్ ను అవమాన పరిచారని అన్నారు. పహల్గామ్ సంఘటన తర్వాత దేశ భద్రత కోసం తీసుకున్న చర్యలు పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నట్టు మనకి జరిగిన నష్టం పార్లమెంట్ వేదికగా చర్చ జరగాలని రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే అడుగుతున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి అంత దమ్మున్న వ్యక్తి అయితే పార్లమెంట్ లో చర్చకు పిలవండని సవాల్ విసిరారు. ట్రంప్ ట్వీట్ కి యుద్ధం ఎందుకు ఆపాల్సి వచ్చిందో దేశ ప్రజలకు చెప్పాలన్నారు. పహల్గామ్ లో చనిపోయిన వారి తల్లుల ఆత్మ క్షోభిస్తుందన్నారు. కాల్పుల విరమణ ప్రకటన చేసిన నాలుగు గంటల్లోనే కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే మీరు ఏం చేశారని ప్రశ్నించారు. భారతీయుడుగా నిన్న జరిగిన సంఘటన చూస్తుంటే బాధ అనిపిస్తుందని అన్నారు. పహల్గామ్ దాడి ఎంఐఎం కూడా ముక్తకంఠంతో ఈ దాడి పాకిస్తాన్ చేసిందని చెప్పారని అన్నారు. దేశమంతా ఐక్యంగా ఉందన్నారు. రాజకీయ నాయకుడిగా కాదు ఒక భారత పౌరుడిగా ఆవేదన చెందుతున్నానన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలు మళ్ళీ అడుగుతున్నా?పహల్గామ్ దాడి పాకిస్తాన్ చేసిందని ఒప్పుకున్న తరువాత కూడా మీరు ఏం చేశారు? మనకి జరిగిన నష్టం వాళ్ళకి జరిగిన నష్టాన్ని దేశ ప్రజలకు చెప్పాలన్నారు. లోక సభ రాజ్యసభలో చెప్పాలన్నారు. అప్పుడే విశ్వాసం ఉంటుంద న్నారు. మన అంతర్గతంగా దాయాది దేశం మనపై దాడి చేస్తే ఎలాంటి చర్చ లేకుండా వాళ్ళు యుద్ధ విరమణ ప్రకటిస్తే మన సైనికులు ఎంత ఇబ్బంది పడ్డారో తెలుసా? ఎలాంటి చర్చ లేకుం డా ట్వీట్ ద్వారా యుద్ధ విరమణ ప్రకటిస్తే దేశ సైనికులు ఇబ్బం దులు పడ్డారో దేశం మొత్తం ఆవేదన చెందుతుందన్నారు. ఇంత మంది చనిపోయిన ఎందుకు మౌనంగా ఉన్నారని దేశమంతా ప్రశ్నిస్తుందన్నారు. ఒక భారతీయుడిగా దేశ ప్రధానిని ఆడుగు తున్నా, దేశ ప్రజలందరికీ మోడీ సమాధానం చెప్పాలన్నారు.

## రైతులకు వెంటనే గన్ని బ్యాగులు ఇచ్చి వడ్లు కొనుగోలు చెయ్యాలి



**జోగులాంబ మే 12:** జోగులంబ గద్వాల్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకు లు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట రైతులు చేపట్టిన ధర్నాకు ఆయన సంపూర్ణ మద్దతు ఇచ్చారు. రాయ చూరు నుంచి వస్తున్న వడ్లను కొనరాదని డిమాండ్ చేశారు. రాయచూరులో క్వింటాల్ ధర రూ.1400 ఉందనీ తెలంగాణలో రూ.2600 క్వింటాల్ ధర ఉందన్నారు. రాజకీయ నాయకులు, అధికారులుకుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని పల్లయ్య ఆరోపించారు.

## ఇసుక లారీల ప్రమాద బాధితులను పరామర్శించిన పెద్దపెల్లి ఎంపీ



**కాటారం : మే 12:**సోమవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కాటారం మండల కేంద్రంలోని ధన్వాడ గ్రామం ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన రాజలింగు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అలాగే కాటారం సబ్ స్టేషన్ పల్లికి చెందిన తోట రవి ఇసుక లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన సంఘటన సందర్భంగా తోట రవిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం సహాయానికి హామీ ఇచ్చారు.

## నిమ్స్ హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నరేందర్ రెడ్డిని పరామర్శించిన జిల్లెల ఆదిత్య రెడ్డి



**వనపర్తి: మే 12:** హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో నరేందర్ రెడ్డిని కలిసిన నేషనల్ ఏఐపీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ హెడ్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి నరేందర్ రెడ్డి కి మనోధైర్యం చెప్పి తొందరంగా రికవరీ అవ్వాలని కోరుకున్నారు

## సింగరేణి స్కూల్‌ను పరిశీలించిన జిఎం

● తొలి దశ అడ్మిషన్లను త్వరగా పూర్తి చేయాలి



**8ఇంక్లైన్ కాలనీ: మే 12:**రామగుండం 2 ఏరియా సెక్టార్ 3 సింగరేణి స్కూల్‌ను సోమవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ఆర్జీ2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి సందర్శించారు. కార్మిక కుటుంబాల పిల్లలకు ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో సీబీఎస్ఈ విధానంతో స్కూల్‌ను ఈ ఏడాది నుంచి ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా స్కూల్‌లో మౌలిక వసతులు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గేమ్స్ రూం వంటి వసతులను పరిశీలించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తొలిదశ అడ్మిషన్లు త్వరగా ప్రారంభించాలని, స్కూల్ బస్సుల కోసం టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీలు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, ముష్కే సమ్మయ్య, బాజీ సైదా, అలాగే ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్,ఆర్జీ 3 బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సీ రెడ్డి, జీఎం కమిటీ సభ్యులు గంధం సాంబశివరావు, నాయకులు మోట పలుకుల మహేందర్, చిట్టెంపెల్లి మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను పోలీస్ అధికారుల సమక్షంలో పరిశీలించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

**జోగులంబ మే 12:**శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపిఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 అర్జీలను జిల్లా ఎస్పీ గారు డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లను, పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో వడ్డీకి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని -02 ఫిర్యాదులు.భూ వివాదాలకు సంబంధించి -02 ఫిర్యాదులు హెూటల్ ను కూల్చాదని -01 ఫిర్యాదు.ఇతర అంశాలకు సంబంధించి -04 ఫిర్యాదులు రావడం జరిగింది.



## నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి..!





**రాయికల్, మే 12:** నిస్వార్థంగా రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి అని సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెమొంటో,సాల్వాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సుల ఆప్యాయత రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందన్నారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో,మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సులో సేవ గుణం కనిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, లయన్స్ సభ్యులు వాసం ప్రసాద్,ఆడెపు రాంప్రసాద్,బొమ్మకంటి నవీన్,సాంబారు శ్రీనివాస్,డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ అనిల్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు..



**జోగులంబ మే 12:** గద్వాల ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## జాతీయ జర్నలిస్టు అవార్డు బహుకరణ

**మంథని: మే 12:** పెద్దపెల్లి జిల్లా మంథని మండలం ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన జంజర్ల రమేష్ తక్కువ కాల వ్యవధిలో తెలుగు వార్త రిపోర్టరుగా ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ అవార్డును సోమవారం రోజున అందుకు న్నారు. తెలుగు వార్త పొలిటిషన్స్, బ్రాడ్ కాస్టింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్రూపు చైర్మన్ డాక్టర్ ఎస్ కె జలిల్ ,సబ్ ఎడిటర్ మల్లాడి ప్రసాదరావు,జిల్లా ఇంచార్జ్ నర్సింగరావు, పలువురు పత్రిక విలేకరులు ఆయనను ప్రశంసించారు



# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివరాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ - పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్




వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వంసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పందగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అసవరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.

# చర్చలకు ముందురోజు ప్రశాంతత

## - ఆదివారం నుంచి సోమవారం వరకు నిశ్శబ్దం

## - వెనక్కి తగ్గిన పాక్..సరిహద్దుల్లో ఆగన కాల్పుల మోత



**న్యూఢిల్లీ,మే12:** ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది. శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుండానే చర్చలు జరగాలని భారతదేశం పేర్కొంది. ఇప్పటికే శనివారం 3.35గంటల కు భారత్ డీజీఎంఓతో హాట్‌లైన్‌లో పాకిస్తాన్ డీజీఎంఓ మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదించి.. వెంటనే అమలు చేయాలని పాకిస్తాన్ కోరింది. 48 గంటల పాటు కాల్పుల విరమణ అమలు తర్వాత చర్చలకు పాకిస్తాన్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారతదేశం తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం భారతదేశం సరిహద్దు వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం నియమాన్ని ఉల్లంఘించి కాల్పులు జరిపారు. ఈ విషయంపై శనివారం రాత్రే పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని, తమ సైన్యం తగిన రీతిలో సమాధానం చెబుతోందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి తీవ్రంగా హెచ్చరించింది. ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు- భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టు-కున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు- చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిం దన్నారు. అయితే పౌరులే లక్షయంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపినట్టు- మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూతలంపై ఎలాంటి నష్టం జరగలేదన్నారు. వెస్ట్రన్ ఫ్రంట్ వెంబడి ఎయిర్ బేస్‌లు, కమాండ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.

# సేవాభావానికి పెట్టింది పేరు వారు

- ఆస్పత్రుల్లో నిరంతర సేవల్లో నర్సులు
- మే12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**విశాఖపట్టణం,మే12:** సేవాభావానికి సిస్టర్స్ పెట్టింది పేరు. ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేయడంలో నిరంతరాయంగా వారు చేస్తున్న కృషి అభినందనీయం. మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా పరిగణించబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ (1820-1910) పుట్టినరోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సుల కృషి మరువలేనిది. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సులు సమాజానికి అందించే విలువైన సేవను గుర్తుంచు కోవడానికి మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం నర్సుల దినోత్సవ సందేశం 'మన నర్సులు - మన భవిష్యత్తు : నర్సుల సంరక్షణ ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుంది' గా పిలుపునిచ్చారు. అధికారికంగా నర్సులను, వారి సహకారాన్ని గుర్తించే ఆలోచన 20వ శతాబ్దం మధ్యలో రూపుదిద్దుకోవడం ప్రారంభమైంది. 1953లో, యుఎస్ ఆరోగ్య, విద్య మరియు సంక్షేమ శాఖ అధికారిణి డోరతీ సదర్లాండ్ ఈ ఆలోచనను అధ్యక్షుడు డ్వైట్ డి. ఐసెన్‌హోవర్‌కు ప్రతిపాదించారు. కానీ ఆ సమయంలో దానిని ఆమోదించలేదు. అయితే 1965లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సస్ (ఐసిఎన్) మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులను గౌరవించడానికి మే 12ను 1974లో అధికారికంగా ప్రపంచవ్యాప్త వేడుకగా ప్రకటించారు. భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగానికి మలయాళీ నర్సుల సహకారం ప్రత్యేకమైనది. వారి అంకితభావం, కరుణతో, మలయాళీ నర్సులు స్వదేశంలో మరియు విదేశాలలో సమానంగా అంగీకరించబడ్డారు. క్లిష్ట పరిస్థితులలో కూడా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో వారు కరుణతో కూడిన సేవలను అందిస్తారు. కేరళకు చెందిన నర్సులు గల్ఫ్ దేశాల నుండి యునై-టె-డ్ స్టేట్స్, యూరప్‌కు సేవలను అందిస్తున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో మలయాళీ నర్సుల సేవను ప్రపంచం మొత్తం గుర్తించింది. వారి అంకితభావం, ఓర్పు, ప్రేమపూర్వకంగా పేషెంట్ల బాధ నుండి ఉపశమనం అందిస్తున్న మలయాళీ నర్సులకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. సంక్షోభ సమయాల్లో ఆదుకున్నందుకు, రోగులను జాగ్రత్తగా చూసుకున్నందుకు, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పుడు చిరునవ్వుతో వీడ్కోలు పలికినందుకు ధన్యవాదాలు.

# ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

- కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ

**బెంగళూరు,మే12:** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు.





2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు. ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

# కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్

ఇంగ్లాండ్ పర్యటనకు ముందుకు టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్?కు రిటైర్మెంట్? ప్రకటిస్తారని వస్తున్న వార్తలే నిజమయ్యాయి. తాజాగా కింగ్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2011లో జమైకాలోని కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌పై అరంగేట్రం చేసిన విరాట్, సుమారు 14 ఏళ్ల పాటు అద్భుతమైన కెరీర్‌ను ఆస్వాదించాడు. అలా తన టెస్ట్? కెరీర్?లో నమోదైన కోహ్లీ రికార్డులను ఓసారి నెమరవేసుకుందాం. 14 ఏళ్లపాటు భారత్ తరఫున టెస్టులకు ప్రాతినిధ్యం వహించిన విరాట్, తన కెరీర్‌లో 123 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. భారత కెప్టెన్‌గా అత్యధిక పరుగులు (5864) చేశాడు. మొత్తం 30 సెంచరీలు బాదాడు. కాగా, 2025 జనవరి 3వ తేదీన ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడాడు. టీమ్ ఇండియా తరఫున టెస్ట్?లో అత్యంత విజయవంతమైన కెప్టెన్?గా నిలిచాడు విరాట్ కోహ్లీ. 68 టెస్టులకు నాయకత్వం వహించిన అతడు 58.82 విజయశాతంతో 40 విజయాలు సాధించాడు. కోహ్లీ నాయకత్వంలో టీమ్ ఇండియా విదేశాల్లో ల్యాండ్ మార్క్ విజయాలు సాధించింది. వాటిలో ఫస్ట్ అండ్ బెస్ట్ ఆస్ట్రేలియా సిరీస్ విజయం (2018-2019). ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్?గా రికార్డు సృష్టించారు. టెస్ట్?ల్లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన టీమ్?ఇండియా ప్లేయర్?గా విరాట్?(7) నిలిచాడు. సచిన్, సెహ్వాగ్? రికార్డులను బ్రేక్ చేశాడు. వరుసగా నాలుగు టెస్ట్ సిరీసుల్లో నాలుగు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే. రాహుల్ ద్రవిడ్, డ్రాన్ బ్రాడ్?మెన్?ను అధిగమించాడు. విరాట్ కోహ్లీ 2008లో భారత్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ తన తొలి టెస్ట్ ఆడడానికి 3 సంవత్సరాలు వేచి ఉండాల్సి వచ్చింది. 2011 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లింది. విరాట్ కోహ్లీ జమైకాలో కింగ్‌స్టన్‌లోని సబీనా పార్క్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 15 పరుగులు చేశాడు. అదే సంవత్సరం వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌పై విరాట్ కోహ్లీ తొలి అర్ధ సెంచరీ చేశాడు. 2012 ప్రారంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి రెండు టెస్టుల్లో విఫలమైన తర్వాత.. విరాట్ మూడో మ్యాచ్‌లో 75 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన చివరి టెస్టులో భారత్ ఓడిపోయింది కానీ విరాట్ 116 పరుగుల ఇన్నింగ్స్‌తో మెరిశాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. విరాట్ కోహ్లీ భారత్ తరఫున 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో కోహ్లీ 46.85 సగటుతో 30 సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ టెస్టుల్లో ఏడు డబుల్ సెంచరీలతో టెస్ట్ ఫార్మాట్‌లో తనను తాను ఒక లెజెండ్‌గా నిరూపించుకున్నాడు. అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ సునీల్ గవాస్కర్(4), సచిన్ టెండూల్కర్(6), వీరేంద్ర సెహ్వాగ్(6),



రాహుల్ ద్రవిడ్(5) కంటే చాలా ముందున్నాడు. భారత్ తరఫున అత్యధిక టెస్టులు గెలిచిన కెప్టెన్‌గా కూడా విరాట్ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా 40 టెస్టుల్లో విజయం సాధించింది. రెండు స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని పేరు మీద 27 విజయాలు ఉన్నాయి. భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే కోహ్లీ కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఈ ముగ్గురూ 10 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు. సెంచరీల పరంగా విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. సెంచరీలలో కూడా సచిన్, ద్రవిడ్, గవాస్కర్ పేర్లు కోహ్లీ కంటే ముందున్నారు. తన కెరీర్‌లో చివరి టెస్టును ఆస్ట్రేలియాతో సిడ్నీలో ఆడాడు.

**విరాట్ వీడ్కోలు.. కారణాలేంటి?...** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త చక్రం జూన్‌లో ప్రారంభం కానుంది. ఒక చక్రం రెండు సంవత్సరాలు ఉంటుంది. దీని తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. రెండేళ్ల పాటు టెస్ట్ ఆడటం విరాట్ కోహ్లీకి కష్టమే. ఈ పరిస్థితిలో యువ ఆటగాళ్లు ఆడితే ఫైనల్ వచ్చే సమయానికి వారు మంచి అనుభవాన్ని పొందుతారు. విరాట్ కోహ్లీ చాలా కాలంగా టెస్టుల్లో అంతగా రాణించలేకపోతున్నాడు. 2019 చివరి నాటికి విరాట్ కోహ్లీ టెస్ట్ సగటు దాదాపు 55గా ఉంది. ఇప్పుడు అది 47 కంటే తక్కువకు పడిపోయింది. 2020 నుంచి విరాట్ టెస్టుల్లో కేవలం మూడు సెంచరీలు మాత్రమే చేశాడు. ఈ కాలంలో విరాట్ సగటు 35 కంటే తక్కువగా ఉంది. విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌లో తన బలహీనతలలో ఒకదానితో చాలా ఇబ్బంది పడ్డాడు. ఆఫ్ స్టంప్ వెలుపల బంతుల్లో విరాట్ కోహ్లీ ఎక్కువగా ఔట్ అవుతున్నాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ అలాగే ఔట్ అయ్యాడు. ప్రతిసారీ బంతి అతని బ్యాట్ అంచును తాకి ఔట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 36 సంవత్సరాలు. రెండేళ్ల తర్వాత అంటే 2027లో వన్డే ప్రపంచ కప్ జరగనుంది. రోహిత్ లాగే విరాట్ దృష్టి అంతా వన్డే ప్రపంచ కప్ పైనే ఉన్నట్లు అనిపిస్తోంది. భారత్ చివరిసారిగా 2023లో ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఆ జట్టు అక్కడ ఓడిపోయింది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసినందుకు విరాట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా నిలిచాడు. విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్‌తో విసిగిపోయాడు. విరాట్ కోహ్లీకి ఇక ఈ ఫార్మాట్‌లో ఆడాలనే కోరిక లేదు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా విరాట్ కోహ్లీ తన సహచరులతో చాలా సార్లు నా పని అయిపోయిందని చెప్పాడు.

# కోహ్లీ సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలి

**• భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్**

టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. విరాట్ కోహ్లీ బీసీసీఐకి సమాచారం ఇచ్చాడు. ఈ విషయంలో ఫ్యాన్స్‌తో పాటు క్రీడా లోకం ఆశ్చర్యానికి గురైంది. విరాట్ రిటైర్మెంట్ కావద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. అభిమానుల నుంచి అనుభవజ్ఞులైన క్రికెటర్ల వరకు విరాట్ కోహ్లీని ఒప్పించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కూడా విరాట్ రిటైర్మెంట్ తీసుకోవద్దని సలహా ఇచ్చాడు. దీనితో పాటు విరాట్ ఇప్పుడు టెస్ట్ నుంచి ఎందుకు రిటైర్ కాకూడదో కూడా మహ్మద్ కైఫ్ చెప్పాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో క్రికెట్ వర్గాలు ఆయనను అలా చేయవద్దని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాయి. భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ కూడా కోహ్లీని రిటైర్ కావద్దని విజ్ఞప్తి చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ గురించి బీసీసీఐకి తెలియజేశాడు. ఈ వార్త వచ్చినప్పటి నుంచి ఇది ప్రతిచోటా చర్చించబడుతోంది. జూన్ 20న ఇంగ్లాండ్‌తో ప్రారంభమయ్యే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాలని కోహ్లీని కోరుతూ మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశాడు.



మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో విరాట్ కోహ్లీ కోసం ఒక ప్రత్యేక సందేశం ఇచ్చాడు. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ వెళ్లి తన సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలని ఆయన అన్నారు. టీ20 ప్రపంచ కప్ లాంటి గొప్ప విజయంతో విరాట్ కోహ్లీ తన కెరీర్‌ను ముగించాలని కూడా కైఫ్ అన్నాడు. భారత సింహం విరాట్ కోహ్లీ ఇప్పుడు విశ్రాంతి తీసుకునే మూడ్‌లో ఉన్నాడని కైఫ్ పేర్కొన్నాడు. కోహ్లీ మనసు రిటైర్మెంట్ వైపు పయనిస్తోందని.. ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ తన సత్తాను నిరూపించుకుని.. కెరీర్‌ను గొప్పగా ముగించాలని తాను అనుకుంటున్నానని అన్నాడు. మహ్మద్ కైఫ్ కంటే ముందు బ్రియాన్ లార్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ వింటి దిగ్గజాలు కూడా కోహ్లీని రిటైర్ కావద్దని కోరారు. ఇంగ్లాండ్ సిరీస్‌లో కోహ్లీ అనుభవం భారత్‌కు అవసరమని నవజ్యోత్ సింగ్ సిద్ధూ అన్నారు. బ్రియాన్ లారా కూడా సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ అవసరం చాలా ఉందని.. కోహ్లీ రిటైర్ కాబోడని లారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో మిగిలిన కాలంలో 60 కంటే ఎక్కువ సగటును కలిగి ఉంటాడని బ్రియాన్ లారా అన్నారు. విరాట్ కోహ్లీ 2011లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ 123 టెస్ట్ మ్యాచ్‌ల్లో 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ తర్వాత టెస్ట్ క్రికెట్‌లో భారత్‌కు విరాట్ కోహ్లీ బలమైన స్తంభంగా ఉన్నాడు. భారత క్రికెట్ జట్టులో కోహ్లీ ముఖ్యమైన ఆటగాడిగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ అభిమానులు, చాలా మంది మాజీ క్రికెటర్లు అతను టెస్ట్ క్రికెట్ ఆడటం కొనసాగించాలని కోరుకుంటున్నారు. కోహ్లీ తమ మాట విని ఇంగ్లాండ్ తో జరిగే టెస్ట్ సిరీస్‌లో ఆడతాడని అందరూ ఆశిస్తున్నారు. ఇది భారత జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.



# మైదానంలో కోహ్లీని ఎంతో మిస్సవుతా...

**• హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**

టెస్ట్ క్రికెట్ తనను ఎంతో పరీక్షించిందని, ఎన్నో గుణపాఠాలు నేర్పిందని, ఎంతో ఇచ్చిందని.. గుండె నిండా సంతోషంతో ఈ ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నానని కోహ్లీ తన ఇన్‌స్టా పోస్ట్‌లో పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ నిర్ణయంతో షాక్‌కు గురైన అభిమానులు బీసీసీఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లీని అవమానపరిచి ఆట నుంచి తప్పుకునేలా చేశారని, ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఈ సమయంలోనే కోహ్లీ రిటైర్మెంట్‌పై గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. అతని ఆటను కొనియాడుతూ ట్వీట్ చేశాడు. మైదానంలో కోహ్లీని ఎంతో మిస్సవుతానని పేర్కొన్నాడు. 'సింహం లాంటి ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తివి నీవు.. నిన్ను.. నీ చిరునవ్వును ఎంతో మిస్సవుతాను'అని గంభీర్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్ట్‌లు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. 2016-19 మధ్య కాలంలో కోహ్లీ పరుగుల మోత మోగించాడు. ఈ మూడేళ్లలో అతను 43 టెస్ట్‌ల్లో 66.79 సగటుతో 4,208 రన్స్ చేశాడు. ఆడిన 69 ఇన్నింగ్స్‌ల్లో 16 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఈ కాలంలోనే కోహ్లీ వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగాడు.

# టెస్టు జట్టుకు కెప్టెన్‌ను ఎంపిక పనిలో బీసీసీఐ



బీసీసీఐ ప్రస్తుతం టీమ్‌ఇండియా టెస్టు జట్టుకు కెప్టెన్?ను ఎంపిక చేసే పనిలో ఉంది. సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల జట్టులో కెప్టెన్ పోస్టు ఖాళీ అయ్యింది. దీంతో టెస్టు జట్టుకు తదుపరి కెప్టెన్ ఎవరు కానున్నారోనని ఆసక్తి నెలకొంది. అయితే ఈ పోస్టును సమర్థవంతమైన ఆటగాడితో ఈ పోస్టును భర్తీ చేయాలని సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. కొద్ది రోజులుగా యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్?ను కెప్టెన్?గా ఎంపిక చేయనున్నారంటూ ప్రచారం సాగుతోంది. అటు సెలక్టర్లు కూడా గిల్? వైపే మొగ్గు చూపుతున్నారని తెలిసింది. అతడికే జట్టు నాయకత్వ బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గిల్ ఎంపిక దాదాపు ఖరారైనట్లు క్రీడా వర్గాల సమాచారం. ప్రస్తుతం టెస్టు జట్టుకు స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. అయితే బుమ్రా తరచూ గాయపడుతుండడం వల్ల అతడిని ఆ బాధ్యతల నుంచి తప్పించాలని సెలక్షన్ కమిటీ భావిస్తోంది. ఈ క్రమంలోనే జట్టుకు వైస్ కెప్టెన్?ను కూడా ఎంపిక చేయనుంది. ఈ విషయంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తాజా సమాచారం. యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌ను టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్?గా నియమించున్నారని తెలిసింది. అయితే యంగ్ బ్యాటర్ పంత్ గత కొద్ది రోజలుగా ఫామ్? లేమిలో ఇబ్బంది పడుతున్నాడు. తన స్థాయికి తగ్గట్లు ఆడలేకపోతున్నాడు. కానీ, విదేశీ పిచ్?లపై పంత్?కు గణమైన ట్రాక్ రికార్డ్ ఉంది. ఫారిన్ పర్యటనల్లో భారత్ విజయాల్లో పంత్?ది కీలక పాత్ర ఉంది. కాగా, భారత్ వచ్చే నెల ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఇంగ్లాండ్?తో 5 టెస్టు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. ఈ సిరీస్ జూన్ 20 నుంచి ఆగస్టు 04దాకా జరుగుతుంది. ఈ సిరీస్‌తోనే గిల్ కెప్టెన్‌గా, పంత్ వైస్‌కెప్టెన్‌గా బాధ్యతలు అందుకునే ఛాన్స్ ఉంది.

# కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడు

**• క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ స్పందించాడు. కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడని కొనియాడని సచిన్.. తన ఆటతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాడని చెప్పాడు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ మరింత సక్సెస్ సాధించాలని ఆకాంక్షించాడు. విరాట్ కోహ్లీ సోమవారం సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగభరతమైన పోస్ట్‌తో టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. గుండె నిండా సంతోషంతో తనకు నచ్చిన ఆట నుంచి తప్పుకుంటున్నానని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు. కోహ్లీ రిటైర్మెంట్‌పై ఎక్స్‌వేదికగా స్పందించిన సచిన్.. ఓ సంఘటనను గుర్తు చేసుకున్నాడు. తన చివరి టెస్ట్ మ్యాచ్ రోజు కోహ్లీ చేసిన పని ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపాడు. 'కోహ్లీ.. నువ్వు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో నాకు ఓ అద్భుతమైన ఘటన గుర్తుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం నా చివరి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా.. నువ్వు మీ దివంగత తండ్రి ఇచ్చిన ఓ దారాన్ని నాకు బహుమతిగా ఇచ్చేందుకు ప్రయత్నించావు. అది నీ వ్యక్తిగతమైనది కావడంతో నేను స్వీకరిచలేకపోయాను. అయితే ఆ చర్య నా హృదయాన్ని హత్తుకుంది. నా మనసులో చిరస్థాయిగా ఉండిపోయింది. అలాంటి దారాన్ని నేను ఇవ్వలేను. దయచేసి నా అభిమానాన్ని, అభినందనలను స్వీకరించండి. నీ ఆటతో ఎంతో యువ క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చావు. పరుగుల కంటే ఎక్కువే ఈ భారత క్రికెట్‌కు అందించావు. నీ అద్భుతమైన కెరీర్‌కు అభినందనలు.'అని సచిన్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్ట్‌లు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. మరో 770 పరుగులు చేసుంటే కోహ్లీ 10వేల పరుగుల క్లబ్‌లో చేరేవాడు.






# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.

# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్



టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.




# బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పాలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

# నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు

నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందు కోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.





# పాన్ ఇండియా పేరుతో వంచన

## •అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు

తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్ట్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం

## •కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు- ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం. ఈ విషయంలో నేను ఈ బాధ్యతను ఆలోచనాత్మకంగా ఎంచుకోగలిగినందుకు ఎప్పటికీ ఆనందంగా ఉంది. ప్రపంచంలోని తల్లులందరికీ, నా కలల కుటు-ంబంతో కలిసి నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రేమతో మీ అంబర్' అంటూ రాసుకొచ్చింది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656